# తానా పత్రిక


**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 10 ❖ January 2026




OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-32 Issue-10
January 2026

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం:**
సంక్రాంతి సంబరాలు
కన్నన్ చిత్రాలయ
(త్రిశ్శూర్, కేరళ)

తానా మిడ్ అట్లాంటిక్
యువత రికార్డుస్థాయి
ఆహార విరాళం
18





ఫిలడెల్ఫియాలో సీపీఆర్,
ప్రథమ చికిత్స శిక్షణ
24

న్యూయార్క్‌లో ఘనంగా
సామాజిక సేవాకార్యక్రమాలు
28





ఛార్లెట్‌లో తానా
ఫుడ్ డ్రైవ్
30

బోస్టన్‌లో తానా
పికిల్‌బాల్ టోర్నమెంట్
36




## ఇంకా...

Editorial ... 05
పద్మ అవార్డు గ్రహీతలకు తానా అభినందనలు ... 06
TANA Executive Committee ... 10
TANA Board of Directors ... 12
TANA Foundation ... 13
TANA Foundation Donation Form ... 14
యువతలో పెరుగుతున్న గుండెపోటు
అవగాహన కోసం తానా లైఫ్ సేవింగ్ వెబినార్ ... 21
తానా మిడ్ అట్లాంటిక్ టీం సీపీఆర్,
ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమం ... 22
తెలుగు భారతికి వెలుగు హారతి ... 33
డెలావేర్‌లో తానా భారీ చెస్ టోర్నమెంట్ ... 34
కథ 2024 ఆవిష్కరణ ... 40
వంశీ పొలమారిన జ్ఞాపకాలు
సుబ్బారావుగారి స్టోరీ సువాసనొచ్చింది ... 42
జ్ఞాపకాలు - కన్నీరు
- ఎ. జగన్నాథ శర్మ ... 50
కథ - రేటింగ్
- దేశరాజు ... 54
సినిమా - 2025-చిన్న సినిమాలదే పెద్ద విజయం
- జలపతి & శ్రీ అట్లూరి ... 62



## సంపాదకీయం

తానా సభ్యులకు, పాఠకులందరికీ...
*2026 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు.*

నూతన సంవత్సర ఆరంభంలో తెలుగువారందరికీ గర్వకారణమైన వార్త వెలువడింది. భారత ప్రభుత్వం ప్రకటించే పద్మ పురస్కారాలు ఈసారి ఏకంగా 14 మంది తెలుగువారికి లభించాయి. వారిలో ఒకరికి పద్మభూషణ్, 13 మందికి పద్మశ్రీలు. పద్మభూషణ్ పురస్కారం లభించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గత నలభై ఏళ్లుగా అమెరికాలో ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులుగా గుర్తింపు పొందారు. అయినా వారి నిరాడంబరత తెలుగువారందరూ అలవరచుకోవలసిన లక్షణం.

అమెరికాలో వివిధ రంగాల్లో రాణిస్తున్న అనేకమంది తెలుగువారికి భవిష్యత్తులో ఇలాంటి గుర్తింపు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

వీరితోపాటు పద్మశ్రీ పురస్కారం పొందిన ప్రముఖ సినీనటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లు 2025 జూన్‌లో డిట్రాయిట్‌లో జరిగిన 24వ తానా మహాసభలకు ముఖ్య అతిథులుగా ఉండడం ముదావహం. మురళీమోహన్‌గారు తానా జీవనసాఫల్య పురస్కారాన్ని కూడా అందుకున్నారు.

ప్రతి సంవత్సరం ఉత్తమ కథాసంకలనాన్ని ప్రచురిస్తున్న కథాసాహితివారి 35వ సంకలనం 'కథ 2024' ఇటీవలే విజయవాడలో ఆవిష్కరింపబడింది. దీనికి గత ఇరవై ఆరు సంవత్సరాలుగా తానా ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. వీరి కృషి నిరంతరాయంగా కొనసాగాలని ఆశిస్తున్నాం!

ధన్యవాదాలతో...
సాయి బ్రహ్మానందం గొర్తి



# తెలుగు ప్రతిభకు జాతీయ గుర్తింపు

## పద్మ అవార్డు గ్రహీతలకు తానా అభినందనలు

రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు ప్రకటించిన పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు చోటు దక్కించుకోవడం మనందరికీ గర్వకారణం.

ఈ సందర్భంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తరపున, పద్మ అవార్డులు అందుకున్న తెలుగు పద్మ అవార్డు గ్రహీతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

ఈ జాబితాలో ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డా. నోరి దత్తాత్రేయుడుగారికి పద్మభూషణ్ అవార్డు, సినీనటులు రాజేంద్రప్రసాద్‌గారు, మురళీమోహన్‌గారికి పద్మశ్రీ అవార్డులు లభించడం విశేషం. వీరికి తానాతో ఎంతో కాలంగా గాఢమైన అనుబంధం ఉంది.

తానా మహాసభల సందర్భంలో వీరిని గతంలోనే వివిధ అవార్డులతో సత్కరించడం మనకు తెలిసిందే. డా. నోరి దత్తాత్రేయుడుగారిని తానా కమ్యూనిటీ సర్వీస్ అవార్డుతో పాటు, 2025 తానా కాన్ఫరెన్స్‌లో 'ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్' అవార్డుతో సత్కరించింది. రాజేంద్రప్రసాద్‌గారికి 2023లో తానా ప్రెసిడెన్షియల్ అవార్డు, 2025లో నవరస పోషక చక్రవర్తి అవార్డు అందజేయగా, మురళీమోహన్‌గారికి 2023లో ఎన్టీఆర్ కల్చరల్ అవార్డు, 2025లో జీవితసాఫల్య అవార్డు అందజేసి తానా ఘనంగా సత్కరించింది.

వీరితో పాటు పద్మశ్రీ అవార్డులు అందుకున్న ఇతర విశిష్ట వ్యక్తులు – గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబశాస్త్రి (సాహిత్యం & విద్య), కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్ (సైన్స్ & ఇంజినీరింగ్), పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి (వైద్యం),డా. కుమారస్వామి తంగరాజ్ (సైన్స్), రామారెడ్డి మామిడి (మరణానంతరం– పశుసంవర్ధక & పాడి పరిశ్రమ), గూడూరు వెంకట్రావు (వైద్యం), దీపికారెడ్డి (నృత్యం), గడ్డమనుగు చంద్రమౌళి (సైన్స్) గార్లకు కూడా తానా అభినందనలు తెలియజేస్తోంది.

తెలుగు ప్రతిభకు జాతీయస్థాయిలో లభించిన ఈ గౌరవం, మన తెలుగు సమాజానికి మరింత గర్వాన్ని చేకూర్చింది. ఈ విశిష్ట ఘనత సాధించిన అందరు పద్మ అవార్డు గ్రహీతలకు తానా తరపున మరోసారి శుభాకాంక్షలు.

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

## తెలుగు ప్రతిభకు
## పద్మ అవార్డులు 2026
## తానా అభినందనలు



**డా. నోరి దత్తాత్రేయుడు** గారు
క్యాన్సర్ వ్యాధి నిపుణులు
పద్మభూషణ్



**మాగంటి మురళి మోహన్** గారు
నటుడు
పద్మశ్రీ



**డా. రాజేంద్ర ప్రసాద్** గారు
నటుడు
పద్మశ్రీ



**జి. చంద్రమౌళి** గారు
డీ.ఆర్.డీ.వో డిఆర్‌డీఎల్
విశ్రాంత శాస్త్రవేత్త
పద్మశ్రీ



**డా. విజయానంద్ పి.రెడ్డి** గారు
రేడియేషన్ అంకాలజిస్ట్
పద్మశ్రీ



**మామిడాల జగదీశ్ కుమార్** గారు
యూ.జీ.సీ మాజీ చైర్మన్
పద్మశ్రీ



**డా. జీవీ రావు** గారు
సర్జికల్
గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్
పద్మశ్రీ



**డా. కృష్ణమూర్తి బాలసుబ్రమణ్యన్** గారు
ఎన్.ఎఫ్.టీ.డీ.సీ డైరెక్టర్
పద్మశ్రీ



**ఆచార్య**
**వెంపటి కుటుంబ శాస్త్రి** గారు
సంస్కృత భాషా పరిరక్షణలో కృషి
పద్మశ్రీ



**డా. కుమారసామి తంగరాజ్** గారు
సీ.సీ.ఎం.బి ప్రధాన శాస్త్రవేత్త
పద్మశ్రీ



**బాలకృష్ణప్రసాద్** గారు
గరిమెళ్ల గలళానికి
పద్మశ్రీ



**దీపిక రెడ్డి** గారు
కళలు
పద్మశ్రీ



**మామిడి రామారెడ్డి** గారు
సహకార ఉద్యమనేత
పద్మశ్రీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



# TANA KALASALA
## INDIAN DANCE AND MUSIC COURSES

In Affiliation with

**SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM**

Tirupati, Andhra Pradesh, India

(Accredited by NAAC with "A" Grade)

## ADVANCED DIPLOMA COURSES IN DANCE & MUSIC

**KUCHIPUDI | BHARATANATYAM | CARNATIC VOCAL | VEENA**

**2025 - 2026 ACADEMIC YEAR | ADMISSIONS NOW OPEN**

**https://kalasala.tana.org/registration**

### PROGRAM HIGHLIGHTS

- University diploma course from a reputed University in Tirupati, India.
- Curriculum carefully designed keeping in mind the lifestyle and academic workload of kids in the USA
- Continue pursuing your passion with your Own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

### BENEFITS TO GURUS

- Structured curriculum to support year long teaching for their students
- Opportunity to Promote their school's affiliation with reputed University
- Network with University faculty
- Affiliation with largest Indo-American non-profit Organization in North America, TANA
- Dedicated web page to promote gurus on TANA website
- Opportunities for their students to participate in any upcoming TANA events

**Structured learning to Enrich Your Inner Creativity and Passion for Dance and or Music**

**Dr. NAREN KODALI** President

KALASALA TEAM

**MALATHI NAGABHIRAVA - Chair** | **RAVINDRA CHITTURI - Co-Chair**

National Coordinators:

**VENKAT AVIRNENI | RAMA PRATHIPATI | SWAROOP MANCHIKANTI**

for More Details

visit : www.tana.org | email : kalasala@tana.org | Call : (612) 562-9924

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027


**Naren Kodali**
*President*


**Srinivas Lavu**
*Executive Vice President*


**Niranjan Srungavarapu**
*Past President*


**Sunil Pantra**
*Secretary*


**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*


**Lokesh Konidala**
*Joint Secretary*


**Rajesh Yarlagadda**
*Joint Treasurer*


**Sai Bollineni**
*Community Service Coordinator*


**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*


**Sohini Ayinala**
*Women Services Coordinator*


**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*


**Krishna Prasad Sompally**
*International Coordinator*


**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*


**Madhuri Yeluri**
*Health Services Coordinator*


**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*


**Paramesh Devineni**
*Media Coordinator*


**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*


**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*


**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*


**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ____________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION





**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# తానా మిడ్ అట్లాంటిక్ యువత సరికొత్త రికార్డు 7,000 పౌండ్ల ఆహార విరాళం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ యువ వాలంటీర్లు అద్భుతమైన చరిత్రను సృష్టించారు. 8 వారాలపాటు ప్రాంతీయంగా నిర్వ హించిన ఆహార సేకరణ కార్యక్రమంలో, ముప్పైకి పైగా పరిసర ప్రాంతాల నుండి 7,000 (3,200 కేజీలు) పౌండ్ల కంటే ఎక్కువ ఆహారాన్ని సేకరించి స్థానిక ఫుడ్ బ్యాంక్‌లకు విరాళంగా అందజేశారు.

ఈ అపూర్వమైన కార్యక్రమంలో 350 మందికి పైగా యువ వాలంటీర్లు పాల్గొన్నారు. దీనిద్వారా 1,500 కంటే ఎక్కువ సర్టిఫైడ్ వాలంటీర్ సర్వీస్ అవర్స్ నమోదయ్యాయి.



తానా చరిత్రలోనే కాకుండా, ఈ ప్రాంతంలోనే ఇది అతిపెద్ద యువ స్వచ్ఛంద కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది.

### సేకరించిన ఆహార విరాళాల వివరాలు

చెస్టర్ కౌంటీ ఫుడ్ బ్యాంక్: 6,000 పౌండ్లు
న్యూ హోప్ మినిస్ట్రీస్, హారిస్‌బర్గ్: 1,036 పౌండ్లు

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ఆర్వీపీ ఫణి కంతేటి, బెనిఫిట్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేనిల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో విశేష సేవలందించిన ఫుడ్ డ్రైవ్ కోర్ టీమ్ సభ్యులు గోపి వాగ్వాల, వ్యోమ్ క్రొత్తపల్లి, సోహన్ సింగు, ఇతర వాలంటీర్లకు, కో-ఆర్డినేటర్లకు తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. యువత చూపిన ఈ నాయకత్వం, అంకిత భావం, సేవా దృక్పథంపట్ల కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు హర్షం వ్యక్తం చేశారు.




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
Chester County
FoodBank
BEYOND HUNGER


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం


Chester County FoodBank
Nourishing Our Neighbors


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
STOP


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
సుస్వాగతం




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# యువతలో పెరుగుతున్న గుండెపోటు...
# అవగాహన కోసం తానా లైఫ్ సేవింగ్ వెబినార్!

ప్రస్తుతం అతి చిన్న వయసులోనే గుండెపోటు రావడం, ఆకస్మికంగా మరణించడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భారతీయ యువత, అమెరికాలోని ప్రవాస భారతీయులలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీనిపై అవగాహన కల్పించి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో తానా, లీడ్ ది పాత్ ఫౌండేషన్ కలిసి జూమ్ వెబినార్‌ను ఏర్పాటుచేశాయి.

### వెబినార్ వివరాలు

**అంశం:** టీఏఎన్ఏ వెబినార్ (హార్ట్ హెల్త్ అవేర్‌నెస్)
**తేదీ:** ఫిబ్రవరి 1, 2026
**సమయం:** ఉదయం 11:00 గంటలకు (సెంట్రల్ టైమ్ యుఎస్ & కెనడా)
**నిర్వహణ:** డా॥ ఉమా ఆర్ కటికి (అరమండ్ల), తానా ఎన్ఆర్ఐ స్టూడెంట్స్ కోఆర్డినేటర్

ఆసక్తి గలవారు ఈ క్రింది వివరాలతో వెబినార్‌లో పాల్గొనవచ్చు.

**లింక్:** https://us06web.zoom.j/81340083126â•¦
**మీటింగ్ ఐడి:** 813 4008 3126
**పాస్ కోడ్:** 260498

### ప్రాముఖ్యత

యువతలో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన లేక పోవడం, ముందస్తు లక్షణాలను గుర్తించకపోవడంవల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ సెషన్‌లో గుండె ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించనున్నారు. ప్రతీ ఒక్కరూ ఈ సెషన్‌లో పాల్గొని విలువైన సమాచారాన్ని తెలుసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.



# సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తానా మిడ్ అట్లాంటిక్ టీం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ బృందం ఆధ్వర్యంలో సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించింది.

పెన్సిల్వేనియాలోని హనీ బ్రూక్, చెస్టన్ట్ రిడ్జ్ వేదికగా జనవరి 4, 2026న ఈ శిక్షణా తరగతులు జరిగాయి. స్థానికుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పాల్గొన్న వారందరికీ సీపీఆర్, ఏఈడి పరికరాల వినియోగం, ప్రాథమిక ప్రథమ చికిత్సపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు.

మన్విత యగంటి ఈ సెషన్‌ను ఎంతో ఆసక్తి కరంగా నిర్వహించారు.

హనీబ్రూక్‌లో ఈ కార్యక్రమ ఏర్పాట్లను రాధాకృష్ణ ముల్పురి పర్యవేక్షించారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.

తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, హెల్త్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ మాధురి యెలూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు తమ సహకారాన్ని అందించారు.



ఈ కార్యక్రమంలో సతీష్ తుమ్మల, కోటి యాగంటి వంటి కమ్యూనిటీ నాయకులు కూడా పాల్గొని కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ప్రాణరక్షక నైపుణ్యాలను అందించడానికి తానా మిడ్-అట్లాంటిక్ బృందం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రీజినల్ వైస్ ప్రెసిడెంట్ ఫణి కంతేటి తెలిపారు.








ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AME
TANA
AED
CPR


WHAT DO YOU NEED?

# ఫిలడెల్ఫియాలో సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ టీమ్ ఆధ్వర్యంలో చెస్టర్ స్ప్రింగ్స్, ఫిలడెల్ఫియాలో నిర్వహించిన రెండు సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణాశిబిరాలు విజయవంతమయ్యాయి. అత్యవసర సమయాల్లో ప్రాణాలను ఎలా కాపాడాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక కమ్యూనిటీ నుండి విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి సీపీఆర్ చేయడం, ఏఈడీ పరికరాన్ని ఉపయోగించడం, ప్రాథమిక ప్రథమ చికిత్స పద్ధతులపై నిపుణులు ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. కమ్యూనిటీలో పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, మిడ్-అట్లాంటిక్ ప్రాంత వ్యాప్తంగా మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని తానా బృందం నిర్ణయించింది.

శిక్షణను ఎంతో ఆసక్తికరంగా, అర్థవంతంగా నిర్వహించిన సీపీఆర్ ఇన్‌స్ట్రక్టర్ మన్విత యాగంటికి, ఆమెకు సహాయకారిగా ఉండి అద్భుతమైన సహకారాన్ని అందించిన లౌక్య పావులూరికి తానా బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి, బోర్డు సభ్యులు రవి పొట్లూరి, హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి ఏలూరు, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, బెనిఫిట్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

తానా నాయకులు సతీష్ తుమ్మల, సురేష్ యలమంచిలి, కోటి యాగంటి, ప్రసాద్ కస్తూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

కమ్యూనిటీ క్షేమం కోసం తానా నిరంతరం కృషి చేస్తుందని ఫణి కంతేటి ఈ సందర్భంగా పేర్కొన్నారు.








Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
Est. 1977
www.tana.o


Telugu Association of North America
Telugu Association of North America

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA



TANA New York Team
is conducting a

# CPR
## & AED TRAINING PROGRAM
## WITH CERTIFICATION

Grand Sponsor

XAVIER UNIVERSITY
ARUBA

**Date : Feb 7th (Saturday) | Time: 9:00 AM to 12:00 PM**

**Venue : AsaMai Hindu Temple, 80 E Barclay St, Hicksville, NY 11801**

**Hands-On CPR Training | AED Usage & Safety Techniques**

**Registration Link : TBD**

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS BHARTHAVARAPU**
New York Regional Coordinator
(347) 668 - 9861

**MADHURI YELURI**
Health Services Coordinator

**Program Coordinators**

SUCHARITA ANANTHANENI | RAJITHA KALLURI | JITHENDRA YARLAGADDA
DILIP MUSUNURU | PRASAD KOYI | SRINIVAS NADELLA

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

## TIPS BEFORE YOU FILE 2025 TAXES & 2026




**Date & Tine: Saturday January 31st 2026 at 7 PM EST**

**Topics**
- Overview of Tax Basics
- Recent Tax Law Changes and Updates
- Common Tax Mistakes and How to Avoid Them
- Tax Planning Strategies - Individuals & Self Employed
- Tax Smart Retirement Planning
- FBAR & FATCA reporting
- Q&A



Speaker :
**Anil Grandhi Garu**
**CEO & Founder of AG FinTax**

SCAN ME FOR JOIN ZOOM MEETING

**Zoom Link:**
https://us06web.zoom.us/j/84209770573?pwd=7MFfQboY5rVXH6EKN8VwaQGuvlgo8k.1

Meeting ID: 842 0977 0573 | Passcode: 152752

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**RAJA KASUKURTHI**
Treasurer

**SAI BOLLINENI**
Community Services Coordinator

**SUDHEER NAREPALUPU**
NJ Regional Coordinator

**SRINIVAS CHERUKURI**
Youth Coordinator

**SRINIVAS ORUGANTI**
Foundation Treasurer

**SATISH MEKA**
Foundation Trustee

**PRAVEEN KALVAKOLLU**
NJ TANA Cares Chair

# న్యూయార్క్‌లో ఘనంగా సామాజిక సేవా కార్యక్రమాలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూయార్క్ విభాగం సేవా దృక్పథంతో ముందడుగు వేసింది. డిసెంబర్ 21 ఆదివారం నాడు తానా బృందం రెండు భారీ సామాజిక సేవా కార్యక్రమాలను అత్యంత విజయవంతంగా నిర్వహించింది.

ఆకలి తీర్చిన ఫుడ్ డ్రైవ్ మొదటి కార్యక్రమంగా తానా చేపట్టింది. సుమారు 750 పౌండ్ల ఆహార సామాగ్రిని సఫోక్ వై జెసిసి కమ్యూనిటీ ఫుడ్ ప్యాంట్రీకి విరాళంగా అందజేశారు. కమాక్ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు, ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ సాయం ఎంతో ఊరటనిచ్చింది.

సైనిక కుటుంబాలకు అండగా అదే రోజు వీట్‌లీ హైట్స్‌లోని వెటరన్స్ ఆఫ్ ఫారిన్ వార్స్ (VFW) వేదికగా మరో కార్యక్రమం జరిగింది. దేశంకోసం పోరాడే సైనికుల పిల్లలకు ఆహారం, బొమ్మలు మరియు పాఠశాల సరుకులను పంపిణీ చేశారు. సైనిక కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.

తానా అధ్యక్షులు నరేన్ కొడాలి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమాలకు కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, స్పెషల్ ప్రాజెక్ట్స్ కో-ఆర్డినేటర్ నాగ పంచుమర్తి పూర్తి సహకారం అందించారు. న్యూయార్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు ఈ రెండు కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేశారు.

ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లుగా దిలీప్ ముసునూరు, ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, శ్రీనివాస్ నాదెళ్ల, రాజేశ్ కడియాల,












కలీమ్ మహమ్మద్ సేవలందించారు. కమ్యూనిటీ లీడర్ ప్రసాద్ కంభంపాటి ప్రధాన సహకారం అందించగా, శిరీషా తూనుగుంట్ల, సైలజ చల్లపల్లి తమ మద్దతు తెలిపారు.

ఈ సేవా యజ్ఞంలో యువత పాత్ర ప్రశంసనీయం. ఆశ్రిత కోయి, శరణ్ సాయి భర్తవరపు, గీతిక చల్లా, రజిత్ రెడ్డి, రమ్య రెడ్డి, లోహితాక్ష్ సాయి నాదెళ్ల, విష్ణు సాయి ఆశ్రిత్ రాచకుంట, సుధీక్ష ముసునూరు, సుహాస్ ముసునూరు, సమన్విత మిన్నెకంటి, ఆరిజ్ మహమ్మద్, ఐరా మహమ్మద్ వాలంటీర్లుగా పాల్గొని కార్యక్రమ విజయానికి కృషి చేశారు.

తమ సమాజానికి అండగా నిలుస్తున్న తానాకు సఫోక్ వై జెసిసి సిబ్బంది, సైనిక కుటుంబాలు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశాయి. సమాజసేవే లక్ష్యంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ భర్తవరపు పేర్కొన్నారు.




# ఛార్లెట్‌లో తానా ఫుడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో ఛార్లెట్‌లో డిసెంబర్ 20వ తేదీన 'రూఫ్ అబోవ్ షెల్టర్' వద్ద సుమారు 200 మందికి పిజ్జా, వింగ్స్ మరియు సోడాతో కూడిన ఫుడ్‌ను వడ్డించారు. దీనితోపాటు, 1,000 పౌండ్ల బరువున్న 400 క్యాన్డ్ ఫుడ్ ఐటమ్స్ బ్యాగులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం కోసం ఛార్లెట్‌లోని తానా నాయకులు, యువ వలంటీర్లు చేసిన విశేష కృషితో కార్యక్రమం విజయవంతమైంది. యువ వలంటీర్లు హాసిని మల్లెల, ప్రణవ్ మల్లినేని, కీర్తన కొత్తపల్లి, కార్తికేయ మల్లెల, రోషన్ వడ్లమూడి, గణిత్ బోడిపూడి, అఖిల్ చెరుకూరి మరియు ఇతరులకు తానా నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అవసరంలో ఉన్నవారికి సేవ చేయడంలో వీరు చూపిన కృషి, పట్టుదల ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తమ వంతు సహకారాన్ని అందించిన కిషోర్ బోడిపూడి మరియు కిరణ్ యార్లగడ్డకు కూడా తానా నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు.

తానా అప్పలాచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రవి (నాని) వడ్లమూడి, స్పెషల్ ప్రాజెక్ట్ కో– ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, హెల్త్ సర్వీసెస్ కో–ఆర్డినేటర్ మాధురి ఏలూరి, తానా ఫౌండేషన్ ట్రస్టీ టాగూర్ మల్లినేని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఛార్లెట్‌లోని తానా నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి కార్య క్రమాలు విజయవంతం కావడానికి తమ మార్గదర్శకత్వాన్ని, నిరంతర మద్దతును






అందించిన తానా అధ్యక్షులు డా॥ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేనిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దాతలకు, తల్లిదండ్రులకు, స్వచ్ఛంద సేవకులకు, ఈ కార్యక్రమాన్ని ఇంతటి అర్థవంతమైన విజయంగా మార్చిన కమ్యూనిటీ సభ్యులందరికీ కూడా ధన్యవాదాలు చెప్పారు.






ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

## TANA North Central

# ESTATE PLANNING WILL & TRUST

**PROTECT YOUR FAMILY'S FUTURE**

Sterling Peak Financials

**Date : SUNDAY, JANUARY 25TH, 2026**

**Time : 10:00 AM PT/ 12:00 PM CT / 01:00 PM ET**



Speaker :
**MARK STIRNEMAN**
INDUSTRY EXPERT



Speaker :
**ASHOK SUNKAVALLI**
(319) 431-2415

SCAN ME FOR JOIN LIVE WEBINAR

### Why Estate Planning Matters

- Ensure your loved ones are cared for
- Rest assured, your wishes are honored
- Avoid costly & stressful probate process

### What You'll Learn

- The difference between wills & trusts
- How to safeguard your family's assets
- Steps to create a plan that protects generations

https://tinyurl.com/sundaywilltrust

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**SUNIL PANTRA**
Secretary

**RAJA KASUKURTHI**
Treasurer

**RAM VANKINA**
Regional Coordinator - North Central

**VENKAT ADUSUMALLI**
TANA Education Coordinator

# చిన్నారుల గళంలో ప్రతిధ్వనించిన మాతృభాష

## తానా ఆధ్వర్యంలో తెలుగు భారతికి వెలుగు హారతి




అమెరికాలో తెలుగు భాషా పరిమళాలు వెదజల్లుతూ తానా పాఠశాల నిర్వహించిన 'తెలుగు భారతికి వెలుగు హారతి' కార్యక్రమం అప్రతిహత విజయంతో ముగిసింది. మాతృభాషను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో, సంస్థ స్వర్ణోత్సవ వేళలో ఏర్పాటుచేసిన ఈ వేదిక భాషాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.

సుమారు ఏడు గంటలపాటు నిరంతరాయంగా సాగిన ఈ సాంస్కృతిక మహోత్సవంలో 80 మందికి పైగా చిన్నారులు తమ ప్రతిభను చాటారు. శ్లోకాలు, పద్యాలు, గేయాలు, నీతి కథలతో వేదికపై తెలుగు భాషా వైభవాన్ని ఆవిష్కరించారు. అన్నమయ్య కీర్తనలు, పద్యాల భావాలను పిల్లలు స్పష్టంగా వివరిస్తుంటే, చూసేందుకు వచ్చిన అతిథులు, తల్లిదండ్రులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్‌తేజ, భగవద్గీత గాన ప్రవచక డా. ఎల్.వి. గంగాధరశాస్త్రి చిన్నారుల ప్రతిభను అభినందించారు. భాషా పరిరక్షణలో తానా పాఠశాల పోషిస్తున్న పాత్రను వారు కొనియాడారు. అమెరికావంటి దేశాల్లో ఉంటూ కూడా తెలుగు సంప్రదాయాలను పిల్లలకు అలవడేలా చేయడం గర్వ కారణమని వారు పేర్కొన్నారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, కోశాధికారి రాజా కసుకుర్తి, మాజీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. తానా పాఠశాల ఛైర్మన్ భానుప్రకాష్ మాగులూరి నాయకత్వంలో ఉపాధ్యాయులు, కార్యవర్గ సభ్యులు దీనిని ఒక అపురూప వేడుకగా తీర్చిదిద్దారు. ప్రవాసంలో ఉన్నప్పటికీ భాషా ఐక్యత, పురోగతే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగిందని నిర్వాహకులు వెల్లడించారు. ❀



# డెలావేర్‌లో తానా ఆధ్వర్యంలో భారీ చెస్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ క్రీడలపట్ల ఆసక్తి ఉన్న వారికోసం ఒక ఉత్తేజకరమైన అవకాశాన్ని ముందుకు తెచ్చింది. ఫిబ్రవరి 22, 2026న డెలావేర్‌లోని మిడిల్‌టౌన్‌లో 'తానా మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్' నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

## టోర్నమెంట్ వివరాలు

తేదీ: ఫిబ్రవరి 22, 2026 (ఆదివారం).
సమయం: మధ్యాహ్నం 12:30 నుండి సాయంత్రం 6:00 వరకు.
వేదిక: బెస్ట్ బ్రెయిన్స్ మిడిల్‌టౌన్, 105 స్లీపీ హాలో డ్రైవ్, సూట్ డి, మిడిల్‌టౌన్, DE 19709.
ప్రవేశ రుసుం: 20 డాలర్లు.

## పోటీల విభాగం

క్రీడాకారుల ప్రతిభకు అనుగుణంగా పోటీలను ఐదు విభాగాలుగా విభజించారు.
రేటింగ్ విభాగాలు: U500, U900, ఓపెన్ కేటగిరీ
అన్-రేటెడ్ విభాగాలు: K-8, 9-12 (పెద్దలతో కలిపి)

## పోటీ పద్ధతి, బహుమతులు

ఈ టోర్నమెంట్ 5 రౌండ్ల స్విస్ సిస్టమ్ (G25 D5) పద్ధతిలో జరుగుతుంది. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేస్తారు.

## రిజిస్ట్రేషన్, సంప్రదింపులు

ఆసక్తి గలవారు తానా అధికారిక వెబ్‌సైట్ https://events.tana.org/event/tana-mid-atlantic-chess-2026లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు:

**ఫణి కంతేటి: 610-620-4135**
**నాయుడమ్మ యలవర్తి: 617-510-2799**

చెస్ అనేది కేవలం ఆట మాత్రమే కాదని, అది పిల్లలలో ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే శక్తిని పెంపొందిస్తుందని తానా టీమ్ పేర్కొంది. ఈ అవకాశాన్ని డెలావేర్ పరిసర ప్రాంతాల్లోని తెలుగువారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# TANA Mid Atlantic

# CHESS TOURNAMENT



**Grand Sponsor**

GLENMOORE
FAMILY DENTISTRY

**Gold Sponsor**

EXPERIOR
FINANCIAL GROUP INC
Raja Gandhe | Executive Director | 732 372 3603

ENTRY FEE $20

**Date : 2/22/2026**
**Time : 12:30PM to 6PM**

**Location :**
**Best Brains Middletown**
**105 Sleepy Hollow Dr.,**
**Suite D,Middletown, DE 19709**

**Rating Three Sections**
**U500 / U900 / Open**

**Un-Rated Two Sections**
**K-8 | 9-12 (with Adults)**

**5 ROUNDS SWISS SYSTEM G25 D5 - EACH SECTION 3 PRIZES**

**Dr. NAREN KODALI**
President

**RAVI POTLURI**
TANA Board of Director

**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative)
(610) 620-4135

**VENKAT SINGU**
TANA Benefits Coordinator

**NAYUDAMMA YALAVARTHI**
Event Coordinator
(617) 510 - 2799

**JOSHUA ANDERSON**
Tournament Director (TD)

**SIVA LONGA PRASAD CHAVA**
TANA Sports Coordinator

# బోస్టన్‌లో
# తానా పికిల్‌బాల్ టోర్నమెంట్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ఆధ్వర్యంలో బోస్టన్‌లో నిర్వహించిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు మంచి స్పందన వచ్చింది. క్రీడలు దైనందిన జీవితంలో ముఖ్య భాగమని అందుకే ఈమధ్యకాలంలో, ప్రాచుర్యం పొందుతున్న పికిల్‌బాల్ టోర్నమెంట్‌ని నిర్వహించినట్లు తానా న్యూ ఇంగ్లాండ్ రీజినల్ కోఆర్డినేటర్ మౌనిక మానికొండ తెలిపారు. ఓడిన ప్రతిసారీ, ఓటమి నుంచి నేర్చుకొంటూ, సరిద్దిదుకుంటూ జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి ఈ సందర్భంగా క్రీడాకారులకు సూచించారు. మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్ మరియు మహిళల డబుల్స్ విభాగాలలో 28 జట్లు పాల్గొన్నాయి.

ఈ ఈవెంట్ ఐదు గంటలకు పైగా కొనసాగింది, అసాధారణ నైపుణ్యం, జట్టుకృషి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించిన 120 మందికి పైగా ఆటగాళ్లను ఒకచోట చేర్చింది. విజేతలు, రన్నర్లకు ట్రోఫీస్, షీల్డ్స్‌ను సోర్స్

















గ్రూప్ అఫ్ కంపెనీస్ అధినేత శ్రీ బోళ్ల బహుకరించారు. రవి ఉప్పలపాటి, అనిల్ గోవాడ, గోపి నెక్కలపూడి, తిర్రు పారుపల్లి, వేణు కూనంనేని, సురేష్ దోనేపూడి ఈ టోర్నమెంట్‌ను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. వారి ప్రయత్నాలను గుర్తించి, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ యెండూరి ప్రశంసించారు. స్థానిక క్రీడాకారులు, యువతతో ప్రాంగణమంతా నిండిపోయింది. అందరికి అల్పాహారం, టీ ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివలింగప్రసాద్ చావా ఈ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

*Get ready for an exciting day of competitive volleyball and community spirit!*
*Players, families, and supporters—come join us and cheer for your teams!!*

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

## TANA Ohio

# VOLLEYBALL TOURNAMENT

**Date : Jan 25 2026**

**Time : 7:00 AM**

**Address : Field House 1400 Polaris Pkwy, Columbus, OH 43240**

**REGISTRATION FEE $150**

Registration: https://tinyurl.com/TANAOHVolleyBall2025

SCAN FOR REGISTRATION

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**PRADEEP CHANDANAM**
(614) 441-1263
RR Ohio Valley

**SIVA CHAVA**
(240) 821-4255
Sports Coordinator

**SRINIVAS SANGA**
(614) 893-3810
Ex-RR Ohio valley

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN


Aerospace


Automative


Medical



Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335
**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com




### తానా సహకారంతో ప్రచురిస్తున్న

# కథ 2024 ఆవిష్కరణ

**ఈ కథాప్రయాణం కథ 1990తో మొదలైంది.
సంపాదకులు వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్.
ఇది ముప్పై అయిదు సంవత్సరాల నిరాటంక ప్రయాణం.
1999 నుంచి తానా ఆర్థిక సహకారంతో ఈ పుస్తకాలన్నీ తక్కువ ధరకు
తెలుగు పాఠకులకు అందుతున్నాయి.
విజయవాడ సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగిన
కథాసాహితి 35వ సంకలనం కథ 2024 ఆవిష్కరణ సభ.**

కథాభిమానులు, పాఠకులు, రచయితలు ప్రతిష్ఠాత్మకంగా భావించే కథాసాహితి కథాసంకలనాల పరంపరలో ముప్పై అయిదవ సంకలనం డిసెంబర్ 7 ఆదివారం విజయవాడ సిద్ధార్థ కళాపీఠం ఆడిటోరియంలో ఉత్సవపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సభలో పాల్గొంటున్న వక్తలను, అతిథులను కోగంటి ఉమారాణి వేదిక పైకి ఆహ్వానించి, పరిచయం చేశారు. సభికులకు స్వాగతం పలికారు.

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పాఠకులు, కథా రచయితలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ సభకు సిద్ధార్థ కళాపీఠం అధ్యక్షులు పాలడుగు లక్ష్మణరావుగారు అధ్యక్షత వహించారు. తెలుగు సాహిత్యాన్ని యువతరంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం గురించి మాట్లాడుతూ, దానికోసం సిద్ధార్థ కళాపీఠం అన్నివిధాలా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. ఈ ముప్పై అయిదు సంవత్సరాల కథాసాహితి ప్రస్థానాన్ని సంపాదకులలో ఒకరైన వాసిరెడ్డి నవీన్ సోదాహరణంగా వివరించారు. ఇప్పటికి 209 రచయితల 487 కథలు ప్రచురిస్తూ, ముప్పై అయిదు సంవత్సరాలుగా నిరాటంకంగా పుస్తకం రావడమనేది ప్రపంచ సాహిత్యంలో అరుదైన సంఘటనగా అభివర్ణించారు. గత 26 సంవత్సరాలుగా ఈ సంకలనాల ప్రచురణకు తానా అందిస్తున్న ఆర్థిక సహకారానికి, ఈ విషయంలో చొరవ చూపిస్తున్న జంపాల చౌదరిగారికి, ప్రస్తుత తానా అధ్యక్షులు నరేన్ కొడాలిగారికి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర సాహిత్య అకాడెమి ఈ.సి. మెంబర్ డా॥ మృణాళిని ఈ సంకలనాన్ని ఆవిష్కరించి, తొలి కాపీని ప్రముఖ రచయిత పి. సత్యవతిగారికి అందజేశారు.






ఇటీవల కథల్లో వస్తున్న వస్తు, రూపాల మార్పుల గురించి ప్రసం గించారు. ఒకప్పటిలా మూసలా కాకుండా కొత్త తరం రచయితలు వినూత్నంగా ప్రయోగాలు చేస్తున్నారని భావించారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు, రచయిత డా॥ ఎ. గురవారెడ్డి తనదైన ప్రత్యేక శైలిలో ఉపన్యసించారు. తలుచుకుంటే ఎవరైనా వైద్యుడు కావచ్చు, కానీ రచయిత మాత్రం కాలేడంటూ రచయితలకున్న ప్రత్యేకతను గురించి మాట్లాడారు. సమాజంలో వారి పాత్ర చాలా ప్రముఖమైనదని అభివర్ణించారు. ముప్పై అయిదేళ్లుగా ఎలాంటి ఫలాపేక్ష లేకుండా ఉత్తమ కథాసంకలనాలను అందిస్తుండటం సాధారణ విషయం కాదు. ఈ సంకలన సంపాదకులు కథకు ప్రాణం పోస్తున్నారని భావించాలి. కథ 2024 సంకలనంలోని తనకు నచ్చిన కథల గురించి క్లుప్తంగా ప్రసంగించారు.

కథాసాహితి మరొక సంపాదకులు పాపినేని శివశంకర్ ఈ సంకలనాల్లో ఎన్నిక ప్రక్రియ గురించి వివరించి, ఏ రకమైన పక్షపాతానికి తావు లేకుండా కథల నాణ్యతే ప్రమాణంగా ఈ సంకలనంలో కథలు చేరతాయని అన్నారు.

అనంతరం ఈ సంకలనంలో ఉన్న పదిహేడు మంది రచయితలలో సభకు విచ్చేసిన పన్నెండుమంది రచయితలు కథ 2024లోని తమ కథ నేపథ్యాన్ని కుప్తంగా వివరించారు. కథాసాహితి సహాయ సంపాదకులు ఎ.వి. రమణమూర్తి, కొప్పర్తి కథావాహిని నిర్వాహకులు కొప్పర్తి రాంబాబు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సంకలనంలోని సీనియర్ రచయిత తల్లావజ్ఝుల పతంజలిశాస్త్రి, కొట్టం రామకృష్ణారెడ్డి, జి. లక్ష్మి, శీలం సురేంద్ర, వల్లభనేని అశ్వనీకుమార్, శ్రీనివాసమూర్తి, డా॥ కె.వి. రమణారావు, పలమనేరు బాలాజీ, అనిసెట్టి శ్రీధర్, సుజాత వేల్పూరి, పాలగిరి విశ్వప్రసాద్, జి. ఉమామహేశ్వర్, కరుణకుమార్ కథారచయితలతో ముఖాముఖి గోష్టిలో పాల్గొన్నారు.

విజయవాడలో ఈ సభ ఇంత విజయవంతం అవడానికి చక్కని ఏర్పాట్లు చేసిన సిద్ధార్థ కళాపీఠం వారిని, కవి బండ్ల మాధవరావుని, శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావుని రచయితలంతా అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.



వంశీ

# ప్రాయశ్చిత జ్ఞాపకాలు



నల్లమిల్లోరిపాలెం అన్న పేరుతో రెడీ అవుతున్న నా కొత్త కథల సంకలనం నల్లమిల్లి శేషారెడ్డిగారికి అంకితం ఇవ్వాలని అనుకున్న నేను ఆ విషయం వారికి చెప్పేను.

# సుబ్బారావుగారి సోఫాకి సుఖసనొచ్చింది!



చాలా సంతోషించినాయన, "నేను స్పాన్సర్ చేస్తాను. బుక్ రిలీజ్ ఫంక్షన్ కాకినాడలో పెడదాం సోదరా!... అంతేగాకుండా నల్లమిల్లి ఇంటిపేరు గల వాళ్లందర్నీ సగౌరవంగా ఆహ్వానిస్తానా సభకి," అన్నారు.

*

2020 జనవరి ఐదోతేదీ సాయంత్రం జరిగిన ఆ ఫంక్షన్‌కి వందలమంది నల్లమిల్లోళ్లొచ్చేరుగానీ, పసలపూడి మనిషి, ఒకనాటి నా బాల్యమిత్రుడయిన నల్లమిల్లి వీరెడ్డి రాలేదు. ఆ చిన్నతనంలో అతనికీ నాకూ ఏదో చిన్న తేడా వచ్చినా చాలా చక్కని మనిషా వీరెడ్డి.

'ఎందుకు రాలేదు అసలతనెక్కడున్నాడు,' అని వాకబు చేస్తా మిత్రుడైన కొవ్వూరి త్రినాథరెడ్డినడిగేను.

కాసేపు అదోలాగయిపోయినా త్రినాధు... చెల్లా చెదురైన తెల్లపూసల్ని నల్లగచ్చు మీద పేరుస్తున్నట్టు ఆ వీరెడ్డిగారి గాథని వివరంగా చెప్పేటప్పటికి అదోలా గయిపోయిన నేను, "మరైతే ఇప్పుడెక్కడున్నాడతను?" అన్నాను.

"కత్తిపూడి నించి ఎడంపక్కకి తిరిగి పన్నెండు కిలోమీటర్లు వెళ్తే వచ్చే శాంతి ఆశ్రమంలో ఉన్నాడు," అన్నాడు.

పొద్దుటే వెళ్లిపోదాం అనేసుకుంటుండగా నా దగ్గరకొచ్చిన నా మిత్రుడూ మా ఫ్యామిలీ డాక్టరూ అయిన పి.వి.రావుగారు, "ఎలాగా ఆ పక్కకి బయ ల్దేరుతున్నారు గాబట్టి రాజమండ్రి దగ్గర దివాన్ చెరువు ప్రాంతానికోసారి రావాలి మీరు... తప్పదు," అన్నారు.

ఆయనంటే నాకు చాలా ఇష్టం, గౌరవం. 'సరే,' అనేసి పొద్దుటే తన కారులో నన్ను తీసుకెళ్తానన్న మిత్రుడు విజయ్‌కి ప్రయాణంలో వీరెడ్డి గురించి చెప్పేను.

*

పూర్తిగా వెలుగురాని ఆ ఉదయంపూట హాయి హాయిమంటా వెళ్తున్నా మా కారు, సామర్లకోటా, సూరం పాలెం దాటేస్తుంటే ఇవ్వాళ కలవబోయే ఆ డెబ్బైఐదు కాలంనాటి నల్లమిల్లి వీరెడ్డిగారే గుర్తు కొస్తున్నాడు. ఇప్పుడెలాగున్నాడో ఆలోచిస్తుంటే, 'రాజా నగరం దాటేకా ఫోన్ చెయ్యండి సార్,' అంటా మా డాక్టర్ పివీ రావుగారి ఫోన్.

అలాగిలాజేసి మా డాక్టర్ వెయిట్ చేస్తున్న ప్లేస్‌లో ఆయన కారెనకాల.

ఆ డి.బి.వి. రాజు విల్లాస్‌లో వుంటున్న ఆ ఐయ్యంకి సుబ్బారావుగారి విల్లా ముందాగేటప్పటికి ఆయన్తోపాటు వాళ్ల ఫేమిలీ మెంబర్సంతా వెయిట్ చేస్తున్నారు నాకోసం.

ఎనభైనాలుగు సంవత్సరాల వయసు గల ఆ సుబ్బారావుగారి భార్య ఉమాదేవిగారికి డెబ్బై నాలుగేళ్లు. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేసినా యనకి ఆనాటి హిందీ పాటలంటే ప్రాణం. అందుకే కూతుళ్లకి గీత (గీతాదత్) ఉష (మంగేష్కర్) అంటా ఆనాటి ఫిమేల్ సింగర్స్ పేర్లు పెట్టేరు.

పెళ్లయినప్పట్నుంచీ ఇప్పటిదాకా ఈ తీరంలోనే వుండిపోయినాయనకి ఈ గోదావరి ప్రాంతమంటే ప్రాణం.

ఆ తండ్రంటే పిల్లలకీ అల్లుళ్లకీ ఆరోప్రాణం.

ఆయన కూతుళ్లకీ తండ్రే అల్లుళ్లకీ తండ్రే. అలా చూసుకుంటారా అయ్యంకి వెంకట సుబ్బారావుగార్ని.

అంత ముసలిమనిషీ చాలా యవ్వనంలో వున్నట్టు నాకు కనబడ్డానికి కారణం తన గదిలోకి తీసుకెళ్లి ఎక్కడున్నా తన చుట్టూనే వుంటున్న తన కూతుళ్లు అల్లుళ్లే తన బాగోగులన్నీ చూసుకుంటారు అంటా తెగ చెప్పేరు.

"అయితే సుబ్బారావుగారూ... మీకు షుగరూ, బీపీ అవీ బానే వున్నాయిగదా?" అన్నాను.

చాలా హేపీగా నవ్వేసినా సుబ్బారావుగారు, "లేవు," అన్నారు.

"మీ పేరెంట్స్‌కి వుండి వుండవు. అందుకే మీకూ లేవు."

"వాళ్లకున్నాయి. నాకే లేవు."

"అవునా!!!"

"అవును... అందుకు కారణం నా పిల్లలు... ముఖ్యంగా మా మూడో అమ్మాయి ఉష. నాకే ప్రోబ్లమొచ్చినా, ఏ సమస్య వచ్చినా అది వాళ్లది అయిపోతుంది. అలాంటప్పుడు, రోగాలూ, రొష్టులూ నా దగ్గరకెందుకొస్తాయి చెప్పండి???"

మతిపోయినట్టు చూస్తా ఉండిపోయేన్నేను.

❇

దోసకాయలపల్లి జంక్షనూ, ఎడీబీ రోడ్ జంక్షనూ దాటేసిన మా కారు మురారి, గండేపల్లి గ్రామాల్ని క్రాస్ చేసుకుంటా వెళ్తుంటే ఒక పాత హోండా టూ వీలర్ నిండా సామాన్లు. నిదానంగా నడుపుకుంటా పోతున్న ఆ భర్త వెనకాలే కూర్చున్న ఆ ఎర్రచీర ఆడమనిషి ఒళ్లో ఎర్రబకెట్ పట్టుకుని ఇంకో చేత్తో భర్త నడుం పట్టుకుని ఏదేదో మాటాడేస్తుంది.

'బాబాయ్ హొటల్... భోజనం బిర్యానీ,' అని రాసున్న ఆ హోటలు ముందు అయిదారు లారీలు ఆగున్నాయి.

చిక్కటి పామ్ ఆయిల్ తోటలు రోడ్డు పక్కనే మెరక తీస్తున్న పసుపురంగు జెసీబీ. జెడ్ రాగంపేటా ఆ తర్వాత మూతబడిపోయిన పెంకుల మిల్లుల్తో నిండిన జగ్గంపేటా దాటుతుంటే డ్రైవ్ చేస్తున్న విజయ్, "హీరో రవితేజ వాళ్ల అమ్మమ్మగారి వూరంట గదా ఇది?" అన్నాడు.

"నాకు తెలీదు... ఆ సుబ్బారావుగారి గురించే నేనాలోచిస్తున్నది."

❇

రకరకాల వూళ్లు దాటుకుంటాపోతుంటే నాకిష్టమైన శీతాకాలం ఎండ ఎన్నిసార్లు అనుభవించినా ఈ జన్మకి తనివితీరని ఆ ఎండలో కలగల్సిన చల్లటి చలిగాలి.

ఆ హాయిని అనుభవిస్తానే, ఆనందంగా భరిస్తానే ఇందాక చూసినా సుబ్బారావుగారి భార్య ఉప్మా, వారి ఫేమిలీ జనం ముఖ్యంగా ఆ సోదరి ఉష మనసుని పట్టుకుని వదలడంలేదు. ఆ వయసులో ఆ బిడ్డలా తండ్రిని చూసుకునే పద్ధతి ఎంత గొప్పది? వెలకట్టలేని విలువైన ఆ ప్రేమ అలాంటిలాంటి గొప్పదిగాదు. ఎంత అదృష్టవంతుడా తండ్రి. ప్రతి బిడ్డా తండ్రిని ఆ సుబ్బారావుగార్ని వాళ్ల పిల్లలు చూసుకున్నట్టు చూసుకోవాలి.



*శాంతి ఆశ్రమంలో రాజాజీ కాటేజ్*

❇

తిరగేసిన యూ ఆకారంలో వుండి, దళసరి నీలం ప్లాస్టిక్ గుడ్డ కప్పుకునున్న ఆ పందిట్లోపల మొన్న వినాయకచవితికి అమ్మగా మిగిలిన ఆ దేవుడి బొమ్మలు,

గుడ్డల మూట నెత్తిమీదెట్టుకునెళ్లిపోతున్న వయసులో వున్న ఆడమనిషి, దిగువలో వున్న చెరువులో బట్టలుతుకుతున్న మొగుడు అరుస్తుంటే, "దిగుతున్నానుగదా ఈలోగానే ఏంటా ఎదవ అరుపులూ?" అంటా పెడసరంగానే సమాధానం చెపుతుంది. ఈలోపల మేకల మంద అడ్డొచ్చేటప్పటికి కారు పరమ స్లోగా నడుపుతున్నాడు విజయ్.

ఆ జంటనే చూస్తున్న నాకు సుబ్బారావుగార్నించి ఇవ్వాళ నేను చూడబోతున్న నా బాల్యమిత్రుడు వీరెడ్డి




గుర్తుకొస్తున్నాడు. వాళ్లక్క చనిపోయిందంట. కొడుకు మద్రాసులో ఆత్మహత్య చేసుకున్నాడట. ఇవన్నీ చెప్పినా త్రినాథరెడ్డి ఆ వీరెడ్డి గురించింకా చెప్పలేదు.

అదే ఆలోచిస్తా ఇంకాస్సేపట్లో నేను కలవ బోయే నా పాత మిత్రుడి గురించి ఆలోచిస్తుంటే అడ్డ మొచ్చేస్తున్నారీ సుబ్బారావుగారు.

క్రిష్ణవరం టోల్ గేటొచ్చేసింది... ఉడకబెట్టిన మొక్కజొన్న పొత్తులూ, సరిగా ముగ్గని అరిటిపళ్ల హస్తాలూ, పోలేథిన్ కవర్లలో వేసి ముడేసిన బొబ్బాసి కాయ ముక్కలూ, వేరుశనగ గింజల పొట్లాలూ ఆగిన వాహనాల దగ్గరకి పట్టుకొచ్చి అమ్ముతున్నారు.

తన పోలీస్ ఐడికార్డ్ చూపించిన విజయ్‌ని ఆ చెక్‌పోస్టోళ్లు వదిలేసేకా, ఫస్ట్ గేర్లో కదిలిన మా ఐ20 కారు అందంగా స్పీడందుకుంది.

సగం కూలిపోయినా ఆ ఎర్రవరం వంతెనని చూస్తా వూరు దాటేమోలేదో మూడు ముదురు రంగుల జాకెట్లేసుకుని చేతుల్లో కొడవళ్లతో నడుస్తున్న నల్లటి ఆడోళ్లు. ఏమాత్రం అందంగా లేనాళ్లని చూస్తా వున్న నాకు నల్లగా వున్నోళ్లు మట్టుకే ముదురురంగులిష్ట పడతారని రావిశాస్త్రిగారెక్కడో రాసింది గుర్తుకొచ్చింది.

మళ్లీ వీరెడ్డి... అతని ఫేమిలీ మెంబర్సంతా ఎక్కడున్నారూ? ఏం చేస్తున్నారూ? ...పరమస్పీడుగా నడుపుతున్న మిత్రుడి కారు, ప్రత్తిపాడు ముందు కొండ మీదున్న వివేకానందుడి బొమ్మ, చిట్టిముత్యాల పలావు అమ్మే ధర్మవరం హోటలూ దాటుకుంటా కత్తిపూడి ఫ్లైఓవర్ దిగువలో వున్న ఆ అంబికా హోటలు ముందాగింది.

"ఎందుకాపేరు?"

"టైము రెండవ్వొస్తుంది. మీరెప్పట్నుంచో అడుగుతున్న ఆ సత్తిబాబు హోటలు ముందుకొచ్చేం. చేపల పులుసు ఫేమస్ ఇక్కడ. ఆకలేస్తుందిగానీ దిగండి ముందు."

దిగి చూస్తున్న నాకు బ్రిడ్జికి దిగువలో వున్న ఆ అంబికా భోజన హోటలు అన్న పేరుగల సత్తిబాబు హోటలుకి కుడిపక్కన కిళ్లీకొట్టూ, దానిపక్కనే రకరకాల అరిటిపళ్ల గెలలు వేలాడదీసిన కొట్టూ ఎడంపక్కన చుట్టూ మెష్ కట్టేసిన చిన్న పాక. లోపల భళే సందడి చేస్తా బొక్కుబొక్కుమంటా మేస్తున్న నాటుకోళ్లు.

"చేపల పులుసు సరే... నాటుకోడి వేపుడు కూడా ఫేమస్ ఈ హోటల్లో. దీని ఓనరైన ఆ సత్తిబాబుదే ఈ కోళ్లపాక," అంటా నడుస్తున్న విజయ్ వెనకాల నేను.

ఆ హోటేలు గుమ్మానికి ముందు మట్టిలో ఆడుకుంటున్న వాళ్లిద్దరి పిల్లల్నీ చూపిస్తా, "పిల్లలు అన్నం తిని రెండ్రోజులైంది. ఏదోటి అడుక్కుని పెడ్తన్నాను. కొంచెం పెట్టించండి బాబులూ!" అంటా ఇదవుతుందాళ్ల బీదతల్లి.

వాళ్లనే చూస్తుంటే, రండీ తినడం అయ్యేకా అడివిలోకెళ్లాలి మనం అంటున్నాడు విజయ్.

లోపలో హాలు, దానిపక్కనే చిన్ని హాలు. జబ్బల బనీనూ మెడలో పెద్ద బంగారపు చెయినూ ఇంకో పొడుగాటి సన్నటి చెయినూ వేసుకునున్న ఆ ఏభయ్యేళ్ల మనిషి పనోళ్ల మీద పెత్తనం చేస్తా వచ్చినోళ్లకి వడ్డించే పన్లో వున్నాడు.

అతన్నే చూస్తున్న నేను ఆ వత్సవాయి చిరంజీవి వర్మ చెప్పిన సత్తిబాబు అనుకుంటూ కూర్చున్నాను.

నాకు పులుసు పులపుల్లగా, కారంకారంగా వుంటే ఇష్టం. ఈ సత్తిబాబు పులుసు ఏమాత్రం అలాగ లేదు. కోడి వేపుడు బావుంది.

"తినండీ వెళ్లాలీ," అంటున్న విజయ్‌ని చూడ కుండా ఎటో చూస్తూ తింటున్న నాకు బయట తల్లీ పిల్లలూ, ఆ సుబ్బారావుగారి ఎఫెక్షనేట్ ఫేమిలీ మెంబర్సూ, వీళ్లతోపాటు వీరెడ్డీ... కుదిపేస్తుంటే తినీ తినకుండా లేచిపోయేను.

*

ఆ కత్తిపూడి ఫ్లైఓవర్ చివర్లో ఎడంపక్కకి తిరిగేం.

వెళ్తున్న మా కారు మేకలమంద అడ్డొచ్చేటప్ప టికి ఆగిపోయింది. మాకెదురుగుండా మట్టిరంగు కారూ, మహేంద్ర ట్రాక్టరూ టూ వీలర్ బళ్లు, మధ్యలో ఈ మేకల మంద. సింగిల్ రోడ్డు అవటం వల్ల బైటికి రాడానికి చాలా టైము పట్టింది.

నెల్లిపూడి అడ్డరోడ్డు దగ్గరకొచ్చేకా ఎడంపక్కనో ద్వారం. దాని పక్కనున్న రాయిమీద శాంతి ఆశ్రమం ఏడు కిలోమీటర్లు అనుంది. కొంతదూరమెళ్లేకా తగిలినా కొత్తూరు గ్రామంలో ఇళ్లు ఆనాటివి. అన్నింటి కంటే ముఖ్యంగా గోపీచందనం రంగేసున్న రామా లయం. ఆవేళ ముక్కోటి ఏకాదశి అవడం వల్ల భజన చేస్తున్నారు.

కారులోంచి దిగిపోయిన నేను ఆ భజనని చూస్తున్నాను. నా చిన్నప్పుడు చేసిన భజనే గుర్తొస్తుంది.

మారిపోయిన ఈ కాలంలో ఇది చూస్తున్న నాకు ఎన్నెన్నో జ్ఞాపకాలు. చిన్నప్పుడు మా వూరి రాములోరి గుళ్లోనూ, చింతా బ్రాహ్మణరెడ్డిగారి మేడలోనూ చేసిన భజన జ్ఞాపకాలు.

"రండీ... రిటర్న్‌లో చీకటి పడిపోద్ది."

వచ్చి కూర్చున్నాను కార్లో.

అలా ముందుకి... ముందు ముందుకెళ్తే వెంటక నగరం పంచాయితీలో వున్న ఆ శాంతి ఆశ్రమం.

ఊహకీ వాస్తవానికీ చాలా తేడా. నా జీవితంలో నేను చదివి ఊహించుకునెళ్లిన అరకు నిజంగా అలాగే వుంది. చదివి ఊహించుకుంటూ ఆ తిరువణ్ణామలై వెళ్లిన చలం అలాగే వున్నారు. ఇదిగో మళ్లీ ఇలా గుంటది అనుకుంటూ వచ్చిన ఈ శాంతి ఆశ్రమం. అచ్చం అలాగలాగే వుంది.

బుద్ధుడి కాలంనాటి ద్వారం, పెద్ద ఇనపగేటు. లోపలికెళ్తే వందల ఎకరాల్లో వున్నట్టనిపించే ఆశ్రమం. ముసలిచెట్ల కింద వున్న కాటేజ్‌లు.

ఎంట్రీకి ఎడంపక్క ఆఫీసులో వున్న ఆ ముసలాయన దగ్గర కెళ్లిన మేం ఎవరికోసమొచ్చేమో చెప్పేం.

అతనికి ఫోన్ చేసినాయన, "ఆ వీరెడ్డిగారు ఓ పట్టాన ఫోనెత్తరు. పదండి ఆయన కాటేజ్‌కెళదాం," అంటా నడుస్తా, "పందొమ్మిది వందల పదిహేడు ప్రాంతంలో అంటే నూట మూడు సంవత్సరాల క్రితం ఈ చిట్టడివిలో ఈ ఆశ్రమం స్థాపించినాయన పేరు



శాంతి ఆశ్రమంలో సుశీలా మందిర్

ఓంకారస్వామి. ఇదో ఆధ్యాత్మిక కేంద్రం. పలానా దేవుడు అని లేదు, అందర్నీ సేవించొచ్చు... ఇక్కడ ప్రధానాంశం శాంతి... శాంతి... శాంతి... అంతే.

"ఇందులో నూట యాభైమంది పేదపిల్ల లున్నారు. వాళ్లతోపాటు డెబ్బై ఫ్యామిలీస్ వున్నాయి. వాళ్లలో భార్యభర్త వున్నారు. ఆడవాళ్లు, మగవాళ్లు విడివిడిగా కూడా వున్నారు. అంతా మనశ్శాంతి కోసం వచ్చినవాళ్లే. మాతాజీ ఆధ్వర్యంలో తెల్లారి ఐదున్నరకి నగర సంకీర్తనం. ఉదయం పదినించి పదకొండుదాకా సత్సంగం. సాయంత్రం ఐదున్నరనించి ఏడుగంటల దాకా సత్సంగం, నలభైనిమిషాలు ధ్యానం కూడా వుంటుంది," అంటా ఆ శాంతి ఆశ్రమం గురించి చెప్పుకుంటా పోతున్నాయన రకరకాల ఆ ముసలిచెట్ల నీడల్లో వున్న ఆ విడివిడి కాటేజ్‌లనీ, గ్రంథాలయన్నీ, వైద్యశాలనీ, వంటశాలనీ చూపిస్తా నేను ఎదురు చూస్తున్న ఆ నల్లమిల్లి వీరెడ్డిగారి పాత కాటేజ్ ముందుకి తీసుకొస్తే తాళం వేసుందది.



స్వర్గీయ స్వామీజీ

దానిపక్కనే ఆ చెట్టు కింద కాటేజ్‌లో వున్న ముసలి పరమేశంగార్నడిగితే తెలుస్తుందని ఆయన దగ్గరకెళుతుంటే మాకెదురొచ్చినా పెద్దాయన్ని చూపిస్తా, "ఈయనే పరమేశంగారు," అంటా మాకు పరిచయం చేసేరు.

వీరెడ్డిగారి కోసమొచ్చిన విషయం చెప్పేం.

"అవునా ...పనుండి పిఠాపురం వెల్లినా వీరెడ్డి రాత్రి పదిదాటేకా వస్తానూ ఈలోపు ఫోను చేసినా లిఫ్ట్ చెయ్యను అనెళ్లారే," అంటా ఆయన చెపుతుంటే, "చాలా కష్టపడొచ్చామే అతనికోసం," అన్నాడు విజయ్.

చాలా డల్లయిపోయిన నేను చాలా ఊహిం చుకునొచ్చానే... ఆ చిన్ననాటి మిత్రుడ్ని కలుద్దామనొస్తే ఇలాగయ్యిందేంటీ? ...ఎవరో అన్నట్టు ముందే ఏదీ ఊహించుకోకూడదు. అతనికోసం అంత దూరంనించి మళ్లీ రావాలి... రాగల్నా???... ఏమో... అనుకుంటా వెనక్కి తిరగుతుంటే ఇంతసేపూ ఈ ఆశ్రమం గురించి చెప్పినాయన వేపు తిరిగిన విజయ్, "ఇంకోసారొస్తాంలే గానీ... మీ పేరేంటండీ?" అన్నాడు.

"బాలాంత్రపు సుబ్బారావు."

"ఇవ్వేళ మేం కలిసిన రెండో సుబ్బారావు మీరు. ఇందాక అయ్యంకి సుబ్బారావుగార్ని కలిసేం," అన్నాడు.

"అలాగా!" అంటా, "మా ముగ్గురు మాతాజీలూ చెట్లతో నిండిపోయి కనిపిస్తుందే కొండ, దానిలోపలుం టారు!" అంటుంటే, "ఔనా! సరే... మీ గురించి చెప్పండి... మీ భార్యాపిల్లలూ ఇక్కడే వుంటారా?" అన్నాడు విజయ్.

"భార్య కాలం చేసింది," అన్నాడు.

"పిల్లలు?" అని ఆ విజయ్ అడుగుతుంటే... తనని తను చూసుకుంటా చాలా గర్వంగా నవ్వేసు కున్నా బాలాంత్రపు సుబ్బారావుగారు, "మాకు తినడానికి లేని రోజుల్లో కూడా అష్టకష్టాలూ నానా అగచాట్లూ పడి మరీ చదివించుకున్న మా బిడ్డలు గొప్పోళ్లయ్యేరు... మా పెద్దబ్బాయి, కోడలూ ముంబైలో చెంబూర్ దగ్గర తిలక్‌నగర్‌లో ఉంటారు. ఇద్దరూ సిస్కో అనే కంప్యూటర్ సంస్థలో పనిచేస్తారు.



ఆశ్రమం మధ్య కాలవ దగ్గర కాటేజ్



సుబ్బారావుగారు

చాలా ఒబ్బిడి మనిషైన మా పెద్దోడికి చాలా పద్ధతిగల మనిషైన ఆ భార్య ఎంత చెబితే అంత. ఆ అమ్మాయి మాట కాదని అంగుళం కూడా కదలడు.''

వింటున్న విజయ్, ''మిగతా పిల్లలు?'' అన్నాడు.

''రెండో అబ్బాయి వైభవ్ చెన్నై బీసెంట్ నగర్‌లో వుంటాడు. యాక్సెంచర్ అనే కంప్యూటర్ కంపెనీలో పని. ఏ దురలవాట్లూ లేని వీడిక్కూడా పెళ్లాం అంటే ప్రాణం. ఆ మనిషెంత చెబితే అంత. వీడు కూడా ఆ పిల్ల మాటకాదని గడప దాటడు. అంతే వీళ్లిద్దరే మగపిల్లలు.''

''మరి ఆడపిల్లలు?'' అడిగేడు విజయ్.

''ఉందిగా సుధారాణి. ఫక్తు హౌస్ వైఫ్. భర్త ఏం చెబితే అది. వాళ్లుండేది ఇండియాలో కాదు యూరప్... బెల్జియమ్ దగ్గర రోటాడేమ్‌లో. కాగ్నిజెంట్ అనే కంపెనీలో సిఈఓగా చేస్తుంటారు మా అల్లుడుగారు.''

''అంటే ఎప్పుడో అక్కడికెళ్లి సెటిలైపోయిన మీ పిల్లలంతా మిలియనీర్లు కదా?'' అన్న విజయ్ ప్రశ్నకి ఔనన్నట్టు పరమ గర్వంగా నవ్వేరా సుబ్బారావుగారు.

''మిమ్మల్నెప్పుడన్నా వాళ్లుండే ప్రాంతాలకి తీసుకెళ్లేరా?''

''లేదు.''

''అసలుకొస్తే నాదో ప్రశ్న?''

''అడగండి.''

''మిమ్మల్నీ శాంతి ఆశ్రమంలో ఎవరు జాయిన్ చేసేరు?''

''మా పిల్లలే. పాపం అక్కడాళ్లు బోలెడు బిజీ కదా... వయసైపోయిన నా చివరిదశ ఇదేకదాని ఇక్కడ జాయిన్ చేసేసేరు నన్ను.''

''మీకు డబ్బులేవన్నా పంపిస్తుంటారా?''

''పెద్దోడి భార్య అక్కడుండే మన తెలుగోళ్లతో కల్సి చేసిన వ్యాపారంలో పెద్ద లాసొచ్చిందంట. చిన్నోడు చూస్తే రెండో ఇల్లు కట్టుకుంటున్నాడు. ఇంక అమ్మాయి అల్లుడుగారి మాట వినాలిగదా?''

''పోనీ ఫోన్లన్నా చేస్తుంటారా?''

''వాళ్ల వాళ్ల పనుల్లో మునిగిపోతా వుంటారు... ఎక్కడ చెయ్యగలరు పాపం!''

ఇంత కష్టపడి కని పెంచి చదివించిన ఈ అమాయకుడు, ఈ బాలాంత్రపు సుబ్బారావు తన పిల్లల్ని వెనకేసుకొచ్చి అలా చెపుతుంటే బాధేసింది. బయల్దేరేటప్పుడు ఇదే ఇండియాలో వుండి కన్నతండ్రికి చేదోడూ వాదోడుగా వుంటా తమని కన్నందుకు రుణం తీర్చుకుంటున్న ఆ ఐయ్యంకి సుబ్బారావుగారి పిల్లల్ని తల్చుకుంటున్న మేం మనుషుల్లో తేడాని ఆలోచిస్తా, మా కారు పార్క్ చేసిన ఆ మారేడుచెట్టు వేపు నడుస్తున్నాం.

జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

# కన్నీరు

నీ నవ్వుల్ని గుర్తుపెట్టుకున్నవాడు కాదు, నీ కన్నీరును గుర్తుపెట్టుకున్నవాడే నిజమైన స్నేహితుడు అని ఎక్కడో చదివాను. నా కన్నీరు గుర్తుపెట్టుకున్నదీ, నా నిజమైన స్నేహితుడు ఎవరన్నదీ ఆలోచిస్తే ఒక్కరూ నా ఆలోచనకి అందలేదు. నేను ఎప్పుడెప్పుడెప్పుడు ఏడ్చాను? ఏడ్చినప్పుడు నన్ను ఓదార్చిందెవరు? ఓదార్చి నా వెన్ను తట్టిందెవరు? నన్ను గుర్తుపెట్టుకున్నది ఎవరంటే... అంతు చిక్కలేదు.

పదేళ్ల ప్రాయంనాటి స్నేహాలు నిలబడవు. నిలబడేవి టీనేజ్ స్నేహాలే! కొలీగ్స్ స్నేహితులు కారు, కాలేరు. అందుకని టీనేజ్‌ని జల్లెడపట్టాను. స్నేహితుల్ని వేరు చేయసాగాను.

ఇంతలో ఫోన్ రింగయింది. లిఫ్ట్ చేశాను.

"హలో! టు టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఇన్‌స్పెక్టర్‌ని మాట్లాడుతున్నానండి. మీకు శైలజగారు, పున్నాగపూల శైలజగారు తెలుసా?

పున్నాగపూల శైలజా! తెలుసు తెలుసన్నాను.

"ఇంటర్‌లో మీ క్లాస్‌మేట్‌ట!"

"అవున్సార్."

"వారిప్పుడు, మా పోలీస్ స్టేషన్‌లో ఉన్నారు. మిమ్మల్ని రమ్మంటున్నారు. మీతో మాట్లాడాలట," చెప్పాడు ఇన్‌స్పెక్టర్. ఫోన్ కట్ చేశాడు.

ఏనాటి శైలజ! ఈనాడిలా తేలిందేమిటి? పోలీస్ స్టేషన్‌లో ఉండడం ఏమిటి? ఎందుకున్నది? ఏ నేరం చేసింది?

పోలీసులు ప్రజలకు చెందినవారు. ప్రజలు పోలీసులకు చెందినవారు. ఒకరిపై ఒకరికి హక్కూ, అభిమానమూ ఉన్నాయి కాబట్టి వారు వీరి దగ్గరా, వీరు వారి దగ్గరా ఉండవచ్చు. కాని ఆ ఉండడాన్ని ఇరువర్గాలూ హర్షించవు. పైగా ప్రమాదాన్ని సూచిస్తాయి.

కారు తీసుకుని టు టౌన్ పోలీస్‌స్టేషన్‌కి బయల్దేరాను.

శైలజ వారింటి పేరు వేరే! అయితే వాళ్లింటి పెరటి నిండా పున్నాగపూల చెట్లుండేవి. దాంతో ఆమెనంతా పున్నాగపూల శైలజ అని పిలిచేవారు. పేరుకి తగినట్టుగానే శైలజ పున్నాగపూవులాగానే ఉండేది. సన్నగా, పొడుగ్గా, అందంగా ఉండేది.

మా అక్కయ్యకి పున్నాగపువ్వులంటే ఇష్టం. తెమ్మని నన్ను పురమాయించేది. దాంతో నేను, మా మండడిగోడ దూకి, శైలజా వాళ్లింటి పెరటిలో పున్నాగపూలను ఏరేవాణ్ణి. పొద్దునపొద్దునే పూలన్నిటినీ ఏరి మూటగట్టి మరీ పట్టుకొచ్చేవాణ్ణి. శైలజ నన్ను గమనిస్తూనే ఉందట! ఒకరోజు మండడిగోడెక్కి మా వైపు దూకబోతున్న నన్ను, నా చొక్కా పట్టుకుని వెనక్కి గుంజింది. వెల్లకిలా పడబోయాను. పడనీయలేదు శైలజ. గట్టిగా పట్టుకుని, ఒడుపుగా దగ్గరగా తీసుకుంది. ఆ తీసుకోవడంలో నా కళ్లూ, శైలజ కళ్లూ కలుసుకున్నాయి. నా పెదవులూ, శైలజ పెదవులూ మాట్లాడుకున్నాయి.

ప్రేమకి ప్రవచనాలూ, మాటలూ అక్కరలేదు. కళ్లూ కళ్లూ కలుసుకుంటే చాలు! అలాగే పెదవులు మాట్లాడుకుంటే చాలు! పునర్జన్మించినట్టవుతుంది. శైలజపెదవులు పున్నాగపూవులనిపించాయి. మెత్తగా ఉన్నాయి.

శైలజ నన్ను వెనక్కి నెట్టింది. వెళ్లిపొమ్మన్నట్టుగా చేత్తో సైగ చేసింది. వెళ్లాలనిలేదు. అయినా వెళ్లక తప్పలేదు. వచ్చేశాను అక్కణ్ణుంచి.

ఆరోజు నుంచి పున్నాగపూవుల కోసం కాదు, శైలజ కోసం గోడ దూకేవాణ్ణి. ఇద్దరం బాగా దగ్గరయ్యాం. ఎంత బాగా దగ్గరయ్యాం అంటే... పూలచెట్ల నీడలో ఒకరి ఒడిలో ఒకరు తల పెట్టుకుని ఊసులాడుకునేంతగా దగ్గరయ్యాం.

అదృష్టం చెట్టునీడలాంటిది. చెట్టునీడ చల్లగా ఉంటుందిగాని, అంటిపెట్టుకుని ఉండదెన్నడూ. అలాగే శైలజ చెట్టునీడలా నన్ను చేరదీసింది. తర్వాత కనుమరుగయింది.

నాతోపాటు ఇంటర్ మూడు నాలుగునెలలే చదివింది శైలజ. తర్వాత ఆమె తండ్రిగారికి విజయవాడ ట్రాన్సఫర్ కావడంతో కనిపించకుండాపోయింది.

ట్రాన్స్‌ఫరా? పాడా? ఆ శైలజకి మూడోనెలో నాలుగోనెలో కడుపట! అబార్షన్ చేయిద్దామంటే... దాని ఆరోగ్యరీత్యా కుదరదన్నాట్ట డాక్టర్. దాంతో ట్రాన్సఫర్ చేయించుకుని మరీ విజయవాడ బిచాణా ఎత్తేశారు.

అమ్మా అక్కా మాట్లాడుకుంటుంటే...విన్నాను.

ముద్దులకీ మురిపాలకీ కడుపులు రావు. నా తప్పు లేదందులో. శైలజ ఎవరితోనో కాలుజారిందనుకున్నాను. ఆమె అంటే అసహ్యం కలిగింది.

ఈ వెంపర్లాటలో నా ఇంటర్ పోయింది. పరీక్షలో ఫెయిలయ్యాను. రాత్రంతా ఏకధారగా ఏడుస్తూ కూర్చున్నాను. అక్క ఓదార్చబోతే... ఆమెను దగ్గరకు రానీయలేదు. అమ్మ భోజనానికి రమ్మంటే... ఆకలి లేదన్నాను.

రాత్రి పన్నెండయింది. అంతా నిద్రపోతున్నారు. అప్పుడు ఫోన్ మోగింది. ఇంత రాత్రివేళ ఫోనెవరు? అని రిసీవరెత్తాను.

"హలో! నేను శైలజను మాట్లాడుతున్నాను. నాకన్నీ తెలుసు. నా గురించి తెగ ఆలోచించి, పరీక్ష పోగొట్టుకున్నావు. కొంచెమైనా బుద్ధుందా? చెడుగా ఆలోచిస్తే, చెడు ఫలితాలే వస్తాయి. ప్రతి సెకనూ నన్ను అసహ్యించుకుంటూ నిమిషాలకు నిమిషాలు, గంటలకు గంటలు, రోజులకు రోజులు ఆనందాన్నీ, ఎదుగుదలనీ నాశనం చేసుకున్నావు. వద్దు! ఇప్పటికీ మించిపోయింది లేదు. నా గురించి ఆలోచించకు. నీ గురించి నువ్వు ఆలోచించుకో! బాగుపడు! నువ్వు బాగుపడితే ఆనందించే వారిలో నేను మొదటివ్యక్తిని." ఫోన్ క్రెడిల్ చేసింది శైలజ.

నా ఆలోచనలు తానెలా తెలుసుకున్నదీ తెలియదు. శైలజ ఎక్కణ్ణుంచి మాట్లాడిందీ తెలియదు. మళ్లీ ఫోన్ లేదు ఆమె దగ్గర నుంచి.

ఏళ్లకేళ్లు గడిచిపోయాయి. ఇన్నాళ్లకు ఫోన్ వచ్చింది. శైలజ గురించి తెలియవచ్చింది.

పోలీసుస్టేషన్‌కి చేరుకున్నాను. శైలజను చూశాను. పోల్చుకోవడం కష్టమయింది. బాగా సన్నబడి ఉంది. నెరసిన తలా, కళ్లద్దాలతో అదోలా ఉంది. ఇలా ఉంది అని చెప్పలేని స్థితిలో ఉంది.

"ఏమయింది?" అడిగాను.

"సుపారీ ఇచ్చి సొంత బావగారిని చంపించిందండీ ఈమె," చెప్పాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

"అవును! చంపించాను. వాడు నా కలలనీ, నా ప్రేమనీ చంపేశాడు. బలవంతంగా లొంగదీసుకుని, నన్ను తల్లిని చేశాడు. తప్పు చేశాడు. అందుకే నా బంగారాన్ని అమ్మి మరీ సుపారీ ఇచ్చాను.

"సొంత బావే కదమ్మా! అల్లరి చేసి అక్క కాపురంలో నిప్పులు పొయ్యకంటే... అప్పుడు నోరు మూసుకున్నాను గాని, ఇప్పుడిక నోరు మూసుకోను.

"వెధవకి ఆడదంటే గౌరవంలేదు. అభిమానంలేదు. నానావిధాలుగా నన్ను హింసించాడు. ఆ హింసలు తట్టుకోలేకపోయాను. వాడు చస్తేగాని నాకు సుఖం లేదనుకున్నాను. చంపించేశాను. నౌ ఐ యాం వెరీ హ్యాపీ!"

ఏడుస్తూ, ముక్కెగబీలుస్తూ జరిగింది చెప్పుకొచ్చింది శైలజ.

ఇప్పుడు నేనేం చెయ్యాలి?

క్షణం ఏంచెయ్యాలో తెలియక కన్నీరు పెట్టుకున్నాను. కన్నీరు కూడా ప్రార్థనే! నా మొర దేవుడు ఆలకిస్తాడనిపించింది. శైలజకంతా మంచే జరగాలని ఆశించాను.

కన్నీటికి బరువు ఉండదుగాని, అది అతి బరువైన గుండెలోతుల్లోని బాధను తొలగిస్తుంది. ఎలాగైనా శైలజను కాపాడాలనిపించింది. కాపాడతాననుకున్నాను.

మెదడు కరిగికాదు, గుండె కరిగి కన్నీరు పెట్టుకున్న వాణ్ణి. శైలజ నవ్వుల్నికాదు, కన్నీరుని గుర్తుపెట్టుకున్న వాణ్ణి. నేనేం చెయ్యాలో నాకు బాగా తెలుసనుకున్నాను.

ఓ లాయర్‌గా శైలజ కేసును టేకప్ చేశాను. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

*Empower the Next Generation with AI & Python!*

# AI-POWERED PYTHON

## 8-Session Intensive Workshop

**COURSE FEE $40**



Ready to dive into the world's most popular programming language?
Join our hands-on weekend workshop designed to take you from basics to building your own projects.

SCAN QR CODE FOR REGISTER

**Age :** 10yrs & above
**Date :** 7th Feb to 1st Mar 2026
**Duration :** 8 Sessions (2 sessions on the weekends)
**Time :** 3:30 to 4:30 PM EST

The best way to predict the future is to CODE IT.

**Registration : https://www.sapthora.com/tana**

| Dr. NAREN KODALI | LAVU SRINIVAS | RAJA KASUKURTHI |
|---|---|---|
| President | EVP | Treasurer |
| SAI BOLLINENI | VENKATA RAO ADUSUMILLI | SUDHEER NAREPALUPU |
| Community Service Coordinator | Education Coordinator | NJ Regional Coordinator |

Reserve Your Spot Today! / www.sapthora.com/tana / (984) 664 -1419

www.techinsuranceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!

MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

* దేశరాజు

# రేటింగ్




బాత్రూం క్లీన్ చేసేవాళ్లు వచ్చినట్టున్నారు. యాప్‌లో నోటిఫికేషన్ వచ్చింది. పర్మిషన్ ఇచ్చి టవల్ కట్టుకుని బాత్రూంలో దూరాడు.





దేశరాజు రవికుమార్ దేశరాజు పేరుతో రచనలు చేస్తారు. వీరి మొదటి కథ వానముద్దు 22 నవంబర్ 1991న ఆంధ్రజ్యోతి వారపత్రికలో అచ్చయ్యింది. బ్రేకింగ్ న్యూస్, షేమ్ షేమ్ పప్పీ షేమ్, ఆలీబాబా అనేక దొంగలు, ఎఫైర్ కథాసంపుటాలు, రెండు కవితాసంపుటాలు ప్రచురించారు. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. నివాసం హైదరాబాద్.

వాళ్లు మెయిన్ గేట్ నుంచి తన బ్లాక్‌కు చేరుకుని, టూ వీలర్ పార్కింగ్ వెతుక్కుని, అక్కడ్నించి వాళ్ల సరంజామా మోసుకుంటూ వచ్చేసరికి అరగంట ఈజీగా పడుతుందని తెలుసతడికి.

అనుకున్నట్టుగానే, స్నానం చేసి వచ్చి, డ్రెస్ వేసుకుంటుంటే డోర్ బెల్ మోగింది. షార్ట్ వేసుకుని, టవల్‌తో తల తుడుచుకుంటూ వెళ్లి డోర్ తీశాడు.

బ్యాగ్ పట్టుకుని ఒకడు లోపలకు వచ్చాడు. వచ్చిన వాడు రెండడుగులు ముందుకు వేసి, వెనక్కు చూశాడు. వెనకాల ఒక ఆడామె కూడా వచ్చింది. వాళ్లకి కామన్ బాత్రూం చూపించాడు. ఇద్దరూ అటువైపు వెళ్తుంటే, ఆడామె చొక్కాలేని అతడి గుండెలవైపు పట్టిపట్టి చూసింది.

ఆ చూపులకు ఉలిక్కిపడ్డాడతడు. గబగబా లోపలకు వెళ్లి టీ షర్ట్ వేసుకుని వస్తుంటే గుర్తొచ్చింది. 'బాత్రూం క్లీనింగ్‌కి ఎప్పుడూ ఒక్కరే వస్తారు కదా? ఇద్దరొచ్చారేంటి?' అని. అదే అడిగాడు వాళ్లని.

"లేదు సార్. ఒక్కళ్లమే వచ్చెటోళ్లంగానీ.. నాకు చేతనైతలేదు సార్. అందుకే దీన్ని తోడు తెచ్చిన. తొందరగా... జల్దీ చేసి పోతం సార్," అన్నాడు.

అతడికి ఏం మాట్లాడాలో తెలియలేదు.

వాడి ముఖం చూస్తే, అన్నిరకాలుగా అణగారి పోయినట్టున్నాడు. ఆశల్లేవ్, ఆశయాల్లేవ్, కలల్లేవ్, కన్నీళ్లూ లేవన్నట్లు బేలగా, దిగాలుగా వున్నాడు. నల్లగా, పొట్టిగా చప్పిడి ముఖంతో వున్నాడు. ఆడామె వైపు చూశాడు. చిన్నపిల్లలు సంతలో బొమ్మల్ని చూసినట్టు కుతూహలంగా ఇల్లంతా చూస్తోంది. మార్కెట్‌లో కొనుక్కున్న మెరుపుల పసుపుతాడు పూసలు, కాసులతో మెడమీంచి వేళాడుతోంది. కాస్త పొట్టిగా వుంది. దానికి తోడు చీరను కాస్త పైకి ఎగ్గట్టి కట్టుకుంది. ఆకలి శరీరానికే తప్ప అవయవాలకు లేనట్టు ఉంది. మొగుడు వున్నాడన్న భయం కూడా లేకుండా, అతడివైపే చూస్తోంది.

"సరే, ముందు ఇది కానిచ్చేయండి. తర్వాత బెడ్రూమ్‌లోది," అని చెప్పి బెడ్రూమ్‌లోకి వెళ్లి లాప్ టాప్ తెరిచాడు.

కాసేపట్లో ఒక మీటింగ్ వుంది. అల్రెడీ ప్రాజెక్ట్ సబ్మిషన్ అయిపోయింది. అందరికీ థ్యాంక్స్ చెప్పడానికి, కొత్త ప్రాజెక్ట్ గురించిన వివరాలు చెప్పుకోవడానికి టీమ్ లీడర్ ఈ ఇన్ఫార్మల్ ఆన్‌లైన్ మీటింగ్ ఏర్పాటుచేసింది.

అప్పుడే ఒక్కొక్కరూ వస్తున్నారు ఆన్‌లైన్‌లోకి. ముందొచ్చిన అమ్మాయిని చూడగానే అతడికి నవ్వొచ్చింది. మైక్ మ్యూట్ తీయకుండానే చెయ్యి కెమెరా ముందు పెట్టి, హాయ్ అని విష్ చేపాడు. ఆ పిల్ల చలాకీగా, అందంగా బావుంటుంది. ఆ పిల్ల రెండు చేతులూ వూపి 'డబుల్ హాయ్' అని మెసేజ్ కూడా పెట్టింది.

ఈ అమ్మాయి చేరిన కొత్తలోనే హుషారుగా వుందని 'హూ ఈజ్ షీ' అని ఎంక్వయిరీ చేశాడు.

'కామాంధుడా, నీ కళ్లు ఆ పిల్లమీద పడ్డాయా? చిన్నపిల్లరా.. తప్పు,' అని లేడీ కొలీగ్స్ అంతా గేలి చేశారు. అప్పటినుంచి ఏ ఛాన్స్ దొరికినా ఆ పిల్లతో ముడిపెట్టి ఏడిపిస్తూ వుంటారు. పాపం ఆ పిల్ల అప్పుడే బీటెక్ పూర్తి చేసుకుని అప్రెంటీస్‌గా వచ్చింది. తర్వాత ఇక్కడే సెటిల్ అయిపోయింది. తమ ఇద్దరి గురించి ఇలా అనుకుంటున్నారని ఆ పిల్లకు తెలుసోలేదో అతడికి తెలీదు. ఎందుకంటే, ఆ పిల్ల ఎప్పుడూ, 'సార్... సార్...' అంటూ దూరంగా, భయంగా, గౌరవంగా మెలుగుతుంటుంది.

ఇంతలో టీమ్ లీడర్ ప్రవేశించి, అందర్నీ విష్ చేసి, అందరికీ థ్యాంక్స్ చెప్పి, గిఫ్ట్ ఇస్తున్నాననీ, వాటిని నెక్స్‌ట్ వీక్ ఆఫీస్‌కి వచ్చినప్పుడు కలెక్ట్ చేసుకోమని చెప్పింది. పాత ప్రాజెక్ట్ గురించి క్లయింట్ మంచి రేటింగ్ ఇచ్చాడంది. కొత్త ప్రాజెక్ట్ ఎక్స్‌పెక్ట్ చేసిన దానికన్నా ముందే ఓకే అయ్యే ఛాన్సెస్ వున్నాయని, అందరూ రెడీగా వుండాలని చెప్పి పావుగంటలో మీటింగ్ ముగించేసింది.

అతడు లాప్‌టాప్ మూసి తలెత్తేసరికి గుమ్మం దగ్గర ఆడామె నిలబడి వుంది. పైటను గుండెల మధ్యగా లాగి, కొంగును బొడ్లో దోపుకుంది. గుండెల బిగువుతో వస్తాదులా వుంది.

"ఏం కావాలి?" అని గట్టిగా, తెచ్చిపెట్టుకున్న చికాకుతో అడిగాడు.

"బట్ట కావాల సార్," అంది సాగదీసుకుంటూ.

"ఇస్తా వుండు," అంటూ అతడు గదిలోంచి బయటకు వస్తుంటే అది ఏమాత్రం పక్కకు కూడా జరగ లేదు. అతడే జాగ్రత్తగా బయటకు వెళ్లాడు. వేరే గదిలోకి వెళ్లి, బట్ట తెచ్చి ఇచ్చాడు.

అది నవ్వుతూ తీసుకుని, బాత్రూంలోకి వెళ్లిపోయింది.

'ఎందుకు అలా నవ్వుతోంది? నా చూపుల్లో ఏమైనా తేడా వుందా? కామాంధుడిలా చూస్తున్నానా?' అని తన మీదే తానే అనేకానేక ప్రశ్నలను సంధించుకుంటూ, సతమతమవుతుంటే... ఫోన్ రింగైంది.

ఇందాకటి టీం లీడర్. ఫోన్ ఎత్తాడు.

"ఏయ్... ఏం కావాలి గిఫ్ట్?" అనడిగింది, ఏవో తింటూ.

"చెబ్తే, ఇస్తావా?" అన్నాడు, కొంటెగా నవ్వుతూ.

"యా... ష్యూర్ తఫకుండా..." అంది, నోట్లోంచి జారిపోతున్నదాన్ని, ఫింగర్‌తో లోపలికి తోసుకుంటూ.

"నువ్వే కావాలి," అన్నాడు, చిన్నగా నవ్వుతూ.

ఆమె ఏమాత్రం టెన్షన్ లేకుండా పకపకా నవ్వింది.

"ఆపరా బాబూ.,. నువ్వూ, నీ జోకులు," అంది.

"అంతేలే. నేనంటే నీకు జోకైపోయింది," అన్నాడు, నిష్టూరంగా ముఖంపెట్టి.

ఆమె కాస్త కోపంగా ముఖంపెట్టి, "కాకపోతే ఏంటి? ఇప్పుడవసరమా ఇవన్నీ? ఓకే. సరే, ఓకే అన్నా ననుకో. ఏం చేస్తావ్? తీసికెళ్లిపోతావా? నీ పెళ్లాన్ని, కూతుర్నీ ఏం చేస్తావ్?" అని ఇంకా ఏదో అనబోతుంటే...

"హేయ్... ఏంటి మరీ సీరియస్ అయిపోతున్నావ్? కొత్తగా..." అని అతడంటుండగానే,

ఆమె ఓ నిట్టూర్పు విడిచి, "నిన్నని ఏంటిలే? యూజ్‌లెస్," అని ఆమె కాస్త ఉద్వేగంగా ఆగిపోయింది.

అతడు, ఆమె ఒకే వయసువాళ్లు మాత్రమే కాదు. ఒకేసారి బయల్దేరినవాళ్లు. మొదట్లో ఒక దగ్గరే కలిసి



పనిచేశారు. అప్పట్లో ఒకళ్లంటే ఒకరికి ఇష్టం వుండేది. అయితే, అది వయసుదా, మనసుదా అనేది ఇద్దరికీ తెలీదు. తెలిసేలోపే ఆకలీ, అవసరాలు వెంటాడాయి. దొరికిన అవకాశాలు అందిపుచ్చుకుంటూ తలోదిక్కూ ఎగిరిపోయారు. పెళ్లిళ్లు, పిల్లలూ కూడా అలాగే అయిపోయాయి. వాట్సప్ గ్రూపుల్లో, ఫ్రెండ్స్ ద్వారా విషయాలు తెలుస్తూనే వున్నా, అనుకోకుండా ఈ ప్రాజెక్ట్‌లో మళ్లీ కలిసి పనిచేయాల్సి వచ్చింది.

"హేయ్... నేనేదో సరదాగా అన్నా. చనువు కొద్దీ..." అన్నాడతను కన్విన్స్ చేయాలని.

"నన్ను అన్నావని కాదులే, ఊరికే చెప్తున్నా," అంది.

"హమ్మయ్య బతికించావ్. లేకపోతే నన్ను కామాంధుడనుకుంటున్నావేమోనని టెన్షన్ ఫీలయ్యా," అంటూ ఇంకా ఏదో చెప్పబోతుంటే..

"విల్ బీ బ్యాక్..." అని కాల్ వస్తోందని ఫోన్ చూపించి వీడియో కాల్ కట్ చేసింది.

అతడు బద్ధకంగా లేచి, గట్టిగా ఒళ్లు విరుచుకున్నాడు. 'వీళ్ల పని ఎంతవరకూ వచ్చిందో...' అని అనుకుంటుండగానే, ఆడామె వచ్చి వయ్యారంగా నిలబడింది. అతడు 'ఏంటి?' అన్నట్టు చూశాడు.

నవ్వుకుంటూ, "స్టూలు కావాల," అంది.

పైట ఇందాకటిలాగే మధ్యలో వుంది. చీర బొడ్డు కిందకు దిగినట్టు వుంది. నడుం ఊపుతూ నించుంది. స్టూలు తెచ్చి ఇచ్చాడు. అది తీసుకుని బాత్రూంలోకి వెళ్లింది. వెనకే అతడూ వెళ్లాడు.

వాడు, 'ఏమైనా వర్కవుట్ అయ్యిందా?' అన్నట్టు చూశాడు. ఆమె 'ఏంలేదు,' అన్నట్టు తల అడ్డంగా ఊపింది. ఇంతలోనే వెనక్కి తిరిగి, అతడిని చూసి ఇద్దరూ గతుక్కుమన్నారు.

అతడికెందుకో వాళ్ల తీరుపై అనుమానం వచ్చింది. కానీ, ఏంచేయాలో అర్థంకాలేదు. 'వీళ్లది ఆకలో, అవసరమో కాదు. అత్యాశ. ఛీఛీ... అది కూడా కాదు, దురాశ,' అనుకుంటూ వుండగానే ఫోన్‌లో నోటిఫికేషన్ సౌండ్ వచ్చింది.



ఇందాక మాట్లాడిన టీం లీడర్ నుంచే. 'అందరూ అడుక్కుంటున్నారు ముష్టి. అదే... గిఫ్టులు ఏం కావాలో. నువ్వు కూడా డిసైడ్ చేసుకుని చెప్పు,' అని.

దాని కిందనే, 'మనదసలే దండుపాళ్యం బ్యాచ్ కదా,' అని పెద్ద లాఫింగ్ ఎమోజీ పెట్టింది.

"నువ్వే ఇస్తానని, నువ్వే అడుక్కోమనడం టూమచ్. అయినా, ఇప్పుడెందుకివన్నీ... ఎవడడిగాడు?" అని క్వశ్చన్ మార్క్ ఎమోజీ పెట్టాడు.

"ఎవడో అడిగాడని ఇస్తామా? రేటింగ్ కోసం. మళ్లా ప్రాజెక్ట్‌కి మీరంతా పిలవగానే రావాలి కదా?" అని సమాధానమిచ్చింది.

అతడేదో రిప్లయ్ టైప్ చేస్తుంటే... ఆడామె మళ్లీ బెడ్రూమ్‌లోకి వచ్చింది.

అతడు కంగారుగా, "ఏయ్... ఏం కావాలి నీకు?" అన్నాడు.

"ఈ బాతరూము కడుగుదామని సార్లూ..." అంది సాగదీసుకుంటూ.

"సరే వెళ్లు..." అన్నాడుగానీ, అతడికెందుకో గబుక్కున దండుపాళ్యం అన్నమాట గుర్తుకొచ్చింది.

'మరుక్షణమే, కొంపదీసి వీళ్లు నన్నిప్పుడు చంపెస్తారా?' అనుకున్నాడు. అతడికి కాస్త కంగారు పుట్టింది. దాన్ని రెట్టింపు చేస్తూ కామన్ బాత్రూమ్‌లోంచి 'బంయ్'మంటూ పెద్ద సౌండ్ వచ్చింది. అతడు ఉలిక్కిపడ్డాడు.

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు వుంటుంది ఈ గేటెడ్ కమ్యూనిటీలతో. బయట సెక్యూరిటీ మాత్రం అట్టహాసంగా బానే వుంటుంది. కానీ, లోపల ఎవడెవడు ఏ పీకలు కోసేసినా స్పందించి చచ్చేవాడు ఉండడు.

అతడు కంగారుగా బెడ్రూమ్‌లోని బాత్రూం వైపు చూశాడు. అది ఏమీ ఎరగనట్టు సబ్బులు, షాంపూలు ఒక్కొక్కటీ తెచ్చి ఒంగుని కింద పెడుతోంది. అతడు చూడటం చూసి, అది నవ్వింది.

'ఇంకోసారి నవ్వితే.. చంపేస్తా,' అందామని అను కున్నాడు. కానీ, అనలేకపోయాడు.

అతడికి గుండె దడదడలాడింది. 'వీళ్లు ఇలాగే నవ్వుతూ పీకలు కోసేస్తారన్నమాట,' అనుకుని కంగారుగా గదిలోంచి బయటకు వెళ్లి, "ఏయ్... ఆపు. ఆపు. ఏం చేస్తున్నావ్?" అని గట్టిగా అరిచాడు.

ఆ అరుపులకు వాడు ఆ మిషన్ ఆపి, తలుపు తీసుకు బయటకు వచ్చాడు.

"ఏం చేస్తున్నావ్? ఏంటంత చప్పుడు?" అని లోపలకు తొంగి చూశాడు. మామూలు సామాన్లే వున్నాయి.

"మిషన్ పెట్టి క్లీన్ చేస్తే కానీ మరకలు పోవు సారూ, అందుకని..." అని నసిగాడు.

ఇంతలో వాడు బక్కెట్లో సగానికి పట్టిన నీళ్లను బాత్రూమ్‌లో కుమ్మరించాడు. బోలెడంత మురికీ, నురుగూ పరుగులు పెట్టాయి.

'ఎప్పుడూ శుభ్రంగా కనిపించే బాత్రూంలో ఇంత మురికి వుందా?' అని అతడు ఆశ్చర్యపోయాడు. లైట్ వెలుతురులో టైల్స్, వాష్ బేసిన్, ఫాసెట్స్... అన్నీ మెరుస్తున్నాయి. దాంతో అతడు కూల్ అయ్యాడు.

అక్కడికే ఒక కుర్చీ లాక్కుని కూర్చుంటూ, "ఇంతకీ ఏ వూరు మీది?" అని సంభాషణ ప్రారంభించాడు.

ఇదే రాష్ట్రంలో ఓ మూల పల్లె. ఒకరకంగా సంచార జాతి. చదువు సంధ్యల్లేవు. ఈ పనుల్లో వుండేదంతా వీళ్ల వాళ్లే. చాలామంది టెన్త్ కూడా చదువుకోలేదు. ఇందులో అయితే మేనేజర్లూ, సూపర్‌వైజర్లూ, బాస్‌లూ వుండరు. పెద్ద పెద్ద ఆఫీసుల్లో చేరి ఇవే పనులు చేసుకోవచ్చు. కానీ, ఇన్ని డబ్బులు రావు. ఇక్కడిలా సెలవులూ వుండవు. ఇక్కడైతే ఇష్టమొచ్చిన రోజు రావచ్చు. ఇష్టమొచ్చినన్ని గంటలు పని చేయొచ్చు. ఇష్టం లేకపోతే రానక్కర్లేదు. ఓపిగ్గా చేసుకుంటే కొన్నిసార్లు నెలకు ఎనభైవేల పైన కూడా సంపాదిస్తారట. అదీ అతడి మాటల సారాంశం.

ఆ మాటలు విని అతడు ఆశ్చర్యపోయాడు– 'మామూలు ఉద్యోగస్తులకు కూడా అంత రాదుకదా,' అని.

ఇంతలో మళ్లీ ఫోన్ మోగింది.

"హాఁ.. నేనే. ఎలా వున్నావ్? నా పనులన్నీ అయి పోయాయ్. ఇప్పుడే బయలుదేరా?" అంది భార్య.

"ఇంత లేట్‌గానా? ఈజిట్ ఓకే? ట్రాఫిక్ అదీ...?" అన్నాడు.

"లేట్ అంటే, యాక్చువల్లీ ఎర్లీగానే అయిపోయింది మీటింగూ, అదీ. బట్, ఇక్కడొకడున్నాడు. ఆ కంపెనీ రిప్రజెంటేటివ్. వాడే మనకి కీలకం. అందుకని ఇక ఓ... ఒకటే సోది. కంగారుపడుతున్నా. ఏమీ ఎరగనట్టే... ఈడియట్," అంది.

కాసేపు అతడేం మాట్లాడలేదు. "బాగా ఇబ్బంది పెట్టాడా?" అన్నాడు నెమ్మదిగా.

"అంతేంలేదులే. జస్ట్... అయినా, కంపెనీవాళ్లు కారు పంపుతామంటే వద్దని చెప్పా. ఇంత లేట్ అవుతుం దని అనుకోలేదు కదా. టైమవుతోంది క్యాబ్ బుక్ చేసు కుందామని చూస్తుంటే, 'నేను డ్రాప్ చేస్తా' అని తగులు కున్నాడు. హి కాన్స్ట్ లిజెన్ ఎటాల్. 'పోనీ... టేక్ మై కార్. డ్రైవర్‌కి చెప్పనా?' అంటాడు. 'ఓర్నీయబ్బా.. నువ్వూ వద్దు. నీ కారూ వద్దురా,' అని వదిలించుకునేసరికి ఇలా లేట్ అయిపోయింది," అంది.

వెంటనే "ఈడ్చి తన్నాల్సింది బాస్టర్డ్‌ని," అన్నాడు అతడు కోపంగా.

"ఓ... కూల్. అంత ఆవేశపడకు. రేటింగ్ అబ్బా... అవసరం మనది. లేపోతే నువ్వు చెప్పాలా, తన్నమని," అని మామూలుగా నవ్వేసింది.

"ఓహ్... ఓకే. నువ్వు వస్తున్నావనే బాత్రూములు క్లీన్ చేయిస్తున్నా. ఎన్నింటికి రీచ్ అవుతావ్? రానా, ఎయిర్‌పోర్ట్‌కి?" అడిగాడు.

ఆ ప్రాజెక్ట్ కోసమని చెప్పి ఆమె విదేశాలకు వెళ్లి మూణ్ణెల్ల పైనే అయ్యింది.

“అంత ఆకలిగా వుందా?” అందామె నవ్వుతూ.

ఒక్కక్షణం అర్థంకాలేదతడికి. అర్థమైన వెంటనే గట్టిగా నవ్వుతూ, “అదేం లేదులే” అన్నాడు మొహమాటంగా.

“ఏం ఎందుకని? నువ్వే అంటావుగా, ఆకలి, అవసరాలే ఈ ప్రపంచాన్ని నడిపిస్తున్నాయని?” అంది కళ్లెగరేస్తూ.

అతడు నవ్వి, “ఇప్పుడైతే రేటింగ్సే ప్రపంచాన్ని నడిపిస్తున్నాయనుకోవాలేమో,” అన్నాడు.

ఆమె కూడా నవ్వేసింది. కాసేపు మాట్లాడి ‘హ్యాపీ జర్నీ’ చెప్పి కాల్ కట్ చేశాడు.

ఇంతలో లోపలి బాత్రూమ్ కడుగుతున్నది కాస్త బయటకు వచ్చింది. ముఖం, చేతులమీద బాగా నీళ్లు పడ్డాయి. చీర, జాకెట్టు కూడా అక్కడక్కడ తడిశాయి. నవ్వుతూ అతడిని చూసింది.

“ఏం కావాలో, తీసుకెళ్లు. అలా చూస్తావెందుకు?” అన్నాడు విసుగ్గా.

ఇంతలో మళ్లీ ఫోన్ మోగింది.

“ఏంట్రా, నీకేం ముష్టి కావాలో చెప్పమంటే తెగ నీల్గుతున్నావ్,” అంది ఇందాకటి టీం లీడర్.

“యూ ఆర్ యూజింగ్ ఫిల్తీ లాంగ్వేజ్…” అన్నాడు, కోపం నటిస్తూ.

“హహ్హహ్హా..” అని పెద్దగా విరగబడి నవ్వి, “ఇంత సేపు వాడితో మాట్లాడి, మాట్లాడి… అలా వచ్చేస్తున్నాయి మాటలు,” అంది.

“ఎవడు వాడు? ఏమా కథ?” అన్నాడతడు.

“కొత్త ప్రాజెక్ట్ వస్తోందన్నా కదా, వాడు. ఆల్మోస్ట్ అంతా ఓకే. నెక్స్ట్ మంత్ మీటింగ్‌లో ఫార్మల్‌గా ఓకే చేసి, మెయిల్ చేస్తానన్నాడు,” అంది సంతోషంగా.

“దానికే అంతసేపా…” అన్నాడు.



"తప్పదురా. అవసరం మనదికదా? కాసేపు నైస్‌గా కబుర్లు చెప్పి... రేటింగ్ పెంచుకోపోతే, ఇంత బిగ్ ప్రాజెక్ట్ మనకెలా ఇస్తాడు చెప్పు?" అంది.

"కరెక్టే అనుకో. కానీ... మన ఎక్స్‌పీరియన్స్, ఎఫిషియన్సీ? పోనీ... బ్యాక్‌గ్రౌండ్, ఐ మీన్ మనం ఇంతకుముందు చేసిన ప్రాజెక్ట్‌లు చూసి..." అని అతడు అంటుండగానే,

"ఓరే... అగ్తవారెణ్ణిమిషాలు. బజారులో ఎంత మంది లేరు? బోడి ఎక్స్‌పీరియన్సులూ, బ్యాక్‌గ్రౌండులూ వున్నోళ్లు? కాంపిటీషన్... హెవీ రేష్. ఎవ్రీథింగ్ డిపెండ్స్ ఆన్ రేటింగ్. యూ నో, నువ్వు కంపెనీలోంచి బయటకు వచ్చేసి రెండేళ్లవుతోంది. అయినా కూడా యూ కాన్ట్ హైర్, వై? అండర్‌స్టాండ్?" అభిమానం, కోపం కలగలిసిన గొంతుతో ఆవేశపడింది.

అతడికి ఇంకేం మాట్లాడటానికీ నోరు పెగల్లేదు. 'అంటే, ఇందాక తన భార్య చెప్పింది కూడా ఇదేకదా? ఒకవేళ ఈమె తన హజ్బెండ్‌తో చెప్పాల్సి వస్తే, తనకు చెప్పినట్టు కాకుండా, ఎడిటెడ్ వెర్షనే వినిపిస్తుంది కదా? తాను కూడా అంతేనా? సరదాగా, చనువు పేరిట ఈమెతో చేసేదీ రేటింగ్ కోసం ఫ్లిర్టింగేనా?'

అతడికి తల బరువుగా అనిపించింది. 'వేడివేడిగా కాఫీ తాగితే...' అనుకుంటూ కుర్చీలోంచి లేచాడు.

బెడ్రూమ్ డోర్ దగ్గర ఆడామె నిలబడి, "సూసుకోండి సార్," అంది. పైట మొత్తం తీసేసి, అప్పుడే కడుక్కున్న ముఖం, చేతులు తుడుచుకుంటోంది.

అతడికి సహజంగా రావాల్సిన కోపం రాలేదు.

'ఆత్మాభిమానాలను చంపేసుకోవాలి. అంగాంగాలను కోసి కాకులకు గద్దలకు వేసినట్టు... మనలాంటి



మనుషుల ముందే వెదజల్లాలి. అప్పుడే పైసలు వస్తాయ్. రేటింగ్స్ వస్తాయి,' అనుకున్నాడు.

"మీరు ఫోన్ల మాట్లాడతన్నారని మిషనీ పెట్టలేదు సార్. సౌండొస్తది కదా. అందుకని సేత్తోనే బా రుద్దినా," అని చేతులు రెండూ చాపి చూపించింది.

అతడికి ఇంతకుముందట్లా అసహ్యం వేయలేదు.

ఒకళ్ల ఆకలి మరొకళ్లకి ఎప్పుడూ అసహ్యంగానే కనిపిస్తుందని అతడికి అర్థమవుతోంది.

అతడు బాత్రూమ్‌లోకి వెళ్లి చూసొచ్చి 'ఓకే' అన్నాడు.

దాంతో వాడు బ్యాగులు తీసుకుని, "ఎల్తాం సార్," అన్నాడు.

"ఆc.. ఆc.. అన్నీ తీసుకున్నారా? లిక్విడ్‌లు, బ్రష్‌లు," అన్నాడు.

"తీసుకున్నాం సార్. యన్నీ మేం పైసలు పెట్టి కొన్నయే కదా," అన్నాడు వాడు.

"అదేంటి? ఆ యాప్ వాళ్లు ఇవ్వరా ఇవన్నీ?" అని అడిగాడు అతడు.

"లేద్సార్. కొన్ని సామాన్లు ఇస్తారు. కానీ, అయి సాలవు సారు. మేమే బజార్ల కొనుక్కుంటాం," అన్నాడు వాడు.

"మరి అమౌంట్... అదే పైసలు?" అని అడిగాడు.

"తర్టీ పర్సంటంట సార్. అంటే, ఇప్పుడు రెండు బాత్రూమ్‌లకీ మీరు యెయ్యి రూపాయలు ఏసుంటారు కదా? అందల మాకు ఏడొందలు రావాల," అన్నాడు వాడు, వాడికి తెల్సిన మేరకు వివరిస్తూ.

"రావాల.., అంటే? రావా? అవి కూడా ఇవ్వడా?" అన్నాడతడు కాస్త కోపంగా.

"లేద్సార్. జీఎస్టీయో ఏటో అంటారు గదా, అది వుంటాది సార్. మళ్లా టీడీఎస్ అని ఇంకోటి కూడా... కట్ చేస్తరు," అన్నాడు, వేళ్లు ఆడిస్తూ.

అతడికేం మాట్లాడటానికి పాలుపోలేదు. "మరీ ఇంత మోసమా?" అన్నాడు.

"ఏటి చేత్తం సార్. అట్టాగే సేసుకుంటున్నాం. కెమికల్స్, మందులు వాడి క్లీన్ చేస్సరికి తల తిరిగినట్టయి తాది సార్. రెండు మూడు దినాలు గట్టిగా పనిచేస్తే మళ్ల



రెండు దినాలు రెస్ట్ తీసుకోవాల. డాక్టర్ కాడికి పోతే ప్రాబ్లమేం లేదంటాడు సార్',' అని తన దుఃఖాన్ని వెళ్లగక్కాడు.

అతడికి గొంతు పెగల్లేదు.

చివరకి, వాడు వెళ్తూ, "సార్... మంచి రేటింగ్ ఇయ్యండి సార్," అన్నాడు.

"ఇస్తా.. ఇస్తా" అని, "ఒక్కక్షణం ఆగు," అని లోపలికి వెళ్లి వాలెట్‌లోంచి ఐదు వందల నోటు తెచ్చి ఇచ్చాడు.

మామూలుగా ఎప్పుడూ వందే ఇస్తాడు టిప్పు.

వాడు ఆ నోట్ చూసి, "సిల్లర లేద్సార్," అన్నాడు.

"ఫర్వాలేదు. వుంచుకో," అన్నాడతడు.

వాడు ఉద్వేగంగా రెండు చేతులు జోడించాడు.

వీళ్లు మాట్లాడుకుంటున్నంతసేపూ, కారిడార్‌లో కాస్త దూరంలో వున్న చెప్పుల స్టాండ్ దగ్గర చీరను సరిగా సర్దుకుంటూ నిలబడిన ఆడామె గబగబా వెనక్కొచ్చి, ఒంగుని చేత్తో అతడి కాళ్ల దగ్గర నేలను తాకి, "దండాలు, బాంచెన్," అంది వెలిగిపోతున్న ముఖంతో.

ఉలికిపాటుగా వెనక్కి గెంతి, "ఛీఛీ... తప్పమ్మా," అంటున్న అతడి గొంతులో అప్రయత్నంగా గౌరవం తొణికిసలాడింది. బహుశా, సంతోషంతో చెమ్మగిల్లిన ఆ ఆడమనిషి కళ్లలో అతడికి భార్య, టీమ్ లీడర్ కనబడ్డారేమో?



జలపతి & శ్రీ అట్లూరి

# 2025 – చిన్న సినిమాలదే పెద్ద విజయం

***ఒకప్పుడు భారతీయ సినిమా అంటే బాలీవుడ్. కానీ ఇప్పుడు ఇండియన్ సినిమా అంటే తెలుగు సినిమానే. తగ్గేదేలే అన్నంతగా దూసుకుపోతోంది టాలీవుడ్. 2024లో తన హవా చూపించిన టాలీవుడ్, 2025లో కూడా ప్రభంజనం కొనసాగించింది. ఎప్పట్లానే విజయాల శాతం సింగిల్ డిజిట్ దాటనప్పటికీ, సక్సెస్ అయిన సినిమాలు మాత్రం సరిహద్దులు దాటాయి. రికార్డ్ కలెక్షన్లతో యావత్ దేశం ఆశ్చర్యపోయేలా చేశాయి.***

కేవలం మాస్, హీరోయిజం ఉన్న చిత్రాలకే పరిమితమై పోలేదు పరిశ్రమ. ఓవైపు భారీ బడ్జెట్ సినిమాలను ఆదరిస్తూనే, మరోవైపు విభిన్నమైన కథాంశాలతో వచ్చిన చిన్న సినిమాలకూ బ్రహ్మరథం పట్టారు తెలుగు ప్రేక్షకులు. 2025లో అలా మెరిసిన చిత్రాల సమాహారం మీకోసం..

ఏడాది బిగ్గెస్ట్ సినిమా, ఆరంభంలోనే వచ్చేసింది. అదే సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, సిసలైన సంక్రాంతి హిట్‌గా నిలిచింది. అంతేకాదు, పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అవ్వకపోయినా, 300 కోట్ల రూపాయల వసూళ్లు సాధించి టాలీవుడ్ మార్కెట్ సత్తా చాటింది.

వెంకటేశ్ కెరీర్‌లోనే కాదు, దిల్ రాజు బ్యానర్ పై కూడా కూడా ఇదే అతిపెద్ద విజయం. అప్పటికే ఓ భారీ డిజాస్టర్‌తో ఇబ్బంది పడుతున్న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌ను ఒడ్డున పడేసింది ఈ చిత్రం. ఈ విషయాన్ని ఓ సందర్భంలో స్వయంగా దిల్ రాజు చెప్పుకొచ్చారు. జనవరిలో రిలీజైన ఈ సినిమా రికార్డును డిసెంబర్ వచ్చినా ఇంతవరకు మరో సినిమా అధిగమించలేకపోయింది. అలా ఈ ఏడాది అతిపెద్ద విజయంగా నిలిచింది సంక్రాంతికి వస్తున్నాం.

సంక్రాంతికి వస్తున్నాం సినిమా రేంజ్‌లో కాకపోయినా, ఉన్నంతలో విజయవంతమైన చిత్రం డాకూ మహారాజ్. బాలకృష్ణ–బాబీ కలయికలో వచ్చిన ఈ చిత్రం, సంక్రాంతి అడ్వాంటేజ్‌ను చక్కగా క్యాష్ చేసుకుంది. ఫలితంగా ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగా అవతరించింది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇది బయ్యర్లకు నష్టాలు తెచ్చిపెట్టిందనేది కఠోర వాస్తవం.

సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ సినిమాలో ప్రగ్యా జైశ్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా నటించగా, బాబీ డియోల్ తెలుగుతెరకు విలన్‌గా పరిచయమయ్యాడు. తమన్ సంగీత దర్శకుడు.



ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించింది.

సంక్రాంతి సినిమాల సందడి ముగిసిన తర్వాత వచ్చి, ఘనవిజయం సాధించిన చిత్రం *తండేల్.* నాగచైతన్య హీరోగా చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి పాటలు, ఆకట్టుకునే స్క్రీన్ ప్లేతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించింది. నాగచైతన్య కెరీర్ లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, అతడి కెరీర్ లోనే అతి భారీ విజయాన్ని నమోదు చేసింది. సాయి పల్లవి హీరోయిన్‌గా నటించడం ఈ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచింది.

ఇక కోర్ట్ సినిమా నుంచి ఈ ఏడాది చిన్న సినిమాల హవా మొదలైంది. ఇప్పటివరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు ముందు ఓ వైరల్ సాంగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. విడుదలైన తర్వాత కంటెంట్‌తో ఎట్రాక్ట్ చేసింది. నాని నిర్మాతగా తెరకెక్కిన ఈ సినిమా, అతడి బ్యానర్ ప్రతిష్టను మరింత పెంచడంతోపాటు, టాలీవుడ్‌కు ఓ మంచి సక్సెస్ అందించింది. రెవెన్యూపరంగా చెప్పాలంటే, సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత మంచి లాభాలు తెచ్చిపెట్టిన రెండో సినిమాగా నిలిచింది *కోర్ట్.*

ఇక ఈ ఏడాది బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్స్‌లో ఒకటిగా నిలిచిన చిత్రం *మ్యాడ్ స్క్వేర్.* చిన్న సినిమాగా వచ్చిన మ్యాడ్ ఎంత పెద్ద హిట్టయిందో అందరికీ తెలిసిందే. ఇది అంతకుమించి విజయాన్ని సాధించింది. కల్యాణ్‌శంకర్ దర్శకత్వంలో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ కలిసి చేసిన హంగామా, కుర్రాళ్లకు మంచి వినోదాన్ని అందించడంతోపాటు, నిర్మాత నాగవంశీకి మంచి లాభాల్ని కూడా తెచ్చిపెట్టింది.

మిడ్ రేంజ్ హీరోల్లో ఇప్పటికే ఉన్నత స్థానానికి చేరుకున్న నాని, 2025లో కూడా మరపురాని విజయాన్ని అందించాడు. సూపర్ హిట్టయిన హిట్ ఫ్రాంచైజీకి సీక్వెల్‌గా తెరకెక్కిన *హిట్-ది థర్డ్ కేస్* చిత్రంతో మరో విజయాన్ని అందుకున్నాడు. *హిట్-3* గా పిలిచే ఈ సినిమాను శైలేష్ కొలను డైరక్ట్ చేయగా, నేచురల్ స్టార్ కెరీర్‌లో విలక్షణ చిత్రంగా నిలిచింది. అయితే ఓవరాల్‌గా విజయం కింద నమోదైనప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో బయ్యర్లను ఇది ఆదుకోలేకపోయిందనేది వాస్తవం.

సైలెంట్‌గా వచ్చి మంచి విజయాన్నందుకున్న మరో చిత్రం *సింగిల్.* శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు



డైరక్షన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ ఏడాది విజయాల్లో ఒకటగా నిలిచింది. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం అదనపు ఆకర్షణగా నిలిచింది. ఈ ఏడాది శ్రీవిష్ణు చేసిన సినిమా ఇదొక్కటే. చేసిన ఒక్క సినిమాతోనే సక్సెస్ అందుకున్నాడు ఈ చిన్న హీరో.

ఇక భారీ అంచనాలతో వచ్చి ఆ అంచనాల్ని అందుకున్న చిత్రం కుబేర. సుదీర్ఘ విరామం తర్వాత శేఖర్ కమ్ముల నుంచి వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్నందుకుంది. అదే టైమ్‌లో ఓ మంచి సినిమా చూసిన అనుభూతిని కూడా కలిగించింది. ధనుష్, నాగార్జున, రష్మిక నటించిన ఈ ఎమోషనల్ డ్రామా, విడుదలైన అన్ని సెంటర్లలో సక్సెస్ అనిపించుకుంది. నాగార్జున హీరో పాత్రల నుంచి కాస్త పక్కకొచ్చి, కొత్తగా ప్రయత్నించడం ఈ సినిమాతోనే మొదలైంది. అలా కుబేర సినిమా నాగ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోతుంది.

కోర్ట్, మ్యాడ్ స్క్వేర్, సింగిల్ సినిమాల తర్వాత మరో చిన్న సినిమా ఘన విజయం సాధించింది. ఇంకా చెప్పాలంటే, చిన్న సినిమాల్లో పెద్ద విజయం దీనిదే. అదే లిటిల్ హార్ట్స్ సినిమా. ఎలాంటి అంచనాల్లేకుండా వచ్చిన ఈ సినిమా క్లీన్ హిట్ అనిపించుకుంది. సాయి మార్తాండ్ డైరక్ట్ చేసిన ఈ సినిమాలో మౌళి, శివానీ నాగారం హీరోహీరోయిన్లుగా నటించారు. యువతకు నచ్చే అంశాలతో, సునిశిత హాస్యంతో, ఆకట్టుకునే స్క్రీన్ ప్లేతో ఈ సినిమా అందరికీ నచ్చింది. మరీ ముఖ్యంగా మౌళి యాక్టింగ్‌కు కుర్రకారు కనెక్ట్ అయ్యారు.

ఓవైపు చిన్న సినిమాలు సక్సెస్ అవుతుంటే, మరోవైపు పెద్ద సినిమాలు కూడా అదే ఊపు కొనసాగించాయి. అలా వచ్చిందే మిరాయి. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ భారీ బడ్జెట్ సినిమా హిట్టయింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో సూపర్ నేచురల్ ఎలిమెంట్స్‌తోపాటు, సనాతన ధర్మాన్ని చూపించిన విధానం అందరికీ నచ్చింది. టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా, దాదాపు 60 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఈ సంవత్సరం అతిపెద్ద విజయాల్లో ఒకటిగా నిలిచింది.

మిరాయి తర్వాత ఓజీ థియేటర్లలోకి వచ్చింది. పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైంది. ఆ స్థాయిలో అంచనాలు అందుకోలేకపోయినప్పటికీ, పవన్ స్టార్‌డమ్‌కు తగ్గట్టు భారీగా వసూళ్లు సాధించింది. సుజీత్ దర్శకత్వంలో, దానయ్య నిర్మాతగా తెరకెక్కిన ఈ సినిమా ఈ ఏడాది



బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. అక్కడక్కడ బయ్యర్లు ఇబ్బంది పడినప్పటికీ, ఓవరాల్‌గా పవన్ బాక్సాఫీస్ సత్తాను మరోసారి టాలీవుడ్‌కు రుచి చూపించింది ఓజీ సినిమా. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 300 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది.

గతేడాది క సినిమాతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న కిరణ్ అబ్బవరం, ఈ ఏడాది కూడా తన కుంటూ ఓ విజయాన్ని నమోదుచేశాడు. అతడు నటించిన కె-ర్యాంప్ సినిమా దీపావళి బరిలో విజేతగా నిలిచింది. నిజానికి ఈ సినిమాకు ప్రారంభంలో నెగెటివ్ టాక్ వచ్చింది, అయినప్పటికీ సినిమా విజయతీరాన్ని చేరింది. ఈ ఏడాది నెగెటివ్ టాక్‌తో మొదలై, విజయం అందుకున్న సినిమా ఇదే. జైన్స్ నాని డైరక్ట్ చేసిన ఈ సినిమాలో అబ్బవరం సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా నటించింది. కెరీర్‌లో ఆమెకిదే తొలి విజయం.

చిన్న సినిమాల్లో కాస్త పెద్ద సినిమాగా చెప్పుకోవచ్చు ది *గర్ల్ ఫ్రెండ్* చిత్రాన్ని. ఎందుకంటే రష్మిక లాంటి స్టార్ హీరోయిన్, అల్లు అరవింద్‌లాంటి స్టార్ ప్రొడ్యూసర్ బ్యాకింగ్‌తో వచ్చింది కాబట్టి. గట్టిగా ప్రచారం చేసిన ఈ సినిమాకు మంచి ఓపెనింగ్స్ దక్కాయి. పెట్టిన పెట్టుబడికి తగ్గ ఆదాయం కూడా అందుకుంది. ఓవరాల్‌గా ది *గర్ల్ ఫ్రెండ్* సినిమా






యావరేజ్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సినిమాతో నటిగా రష్మిక మరో మెట్టు పైకెదిగింది.

ఇక ఏడాది చివర్లో మరో రెండు చిన్న సినిమాలు కూడా సక్సెస్ అవ్వడం ఈ ఏడాది కొసమెరుపు. ది *గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో*, రాజు వెడ్స్ రాంబాయి సినిమాలు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారాయి. వీటికి ఎంత ఖర్చు పెట్టారు, ఎంత ఆదాయం వచ్చిందనే లెక్కలు పక్కన పెడితే... ఈ చిన్న సినిమాలకు థియేటర్లలో మంచి రెస్పాన్స్ రావడం, ప్రేక్షకులు ఈ సినిమా చూడ్డానికి థియేటర్లకు రావడమే పెద్ద విషయం.

ఇక 2025కు ఫినిషింగ్ టచ్ ఇస్తూ వచ్చింది *అఖండ-2*. బాలకృష్ణ-బోయపాటి సూపర్ హిట్ కాంబినేషన్ ఈ సినిమాకు అతిపెద్ద బలం. ఇప్పటివరకు పరాజయం అన్నదే ఎరగని ఈ జంట, *అఖండ-2*తో మాత్రం బ్లాక్‌బస్టర్ అందుకోలేకపోయారు.

సమీక్షలు అనుకూలంగా లేకపోవడం, మౌత్ టాక్ ప్రతికూలంగా మారడంతో ఈ సినిమా నిలబడలేక పోయింది. అయితే సూపర్ హిట్ కాంబినేషన్, సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కావడంతో *అఖండ-2*కు అదిరిపోయే ఓపెనింగ్స్ వచ్చాయి. ఇలా ఈ ఏడాది 240కి పైగా చిత్రాలు రిలీజ్ అవ్వగా, 16 సినిమాలు విజయం సాధించాయి. వీటిలో ఎక్కువగా చిన్న సినిమాలే ఉండడం 2025 టాలీవుడ్ బాక్సాఫీస్ ప్రత్యేకత. ❋

# Unveiling The Box Of Your Luxury Home

**SESHAIAH BELLAM**
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**